ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5

శుక్రవారం 27 జూన్ 2025



ఉష్ణోగ్రత (అంచనా) 27-6-2025	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	36	26
తెనాలి	36	27
నరసరావుపేట	36	26
బాపట్ల	36	27
రెంటచింతల	35	27
చీరాల	36	28



మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న సీఎం చంద్రబాబు



సభలో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు

ప్రజా చైతన్యంతోనే.. డ్రగ్స్ కట్టడి

- శాటిలైట్, డ్రోన్ల నిఘాతో గంజాయి నియంత్రణ
- ముఠా కక్షలను అణచివేసినట్లుగా మాదకద్రవ్యాలపై దృష్టి
- మాదక ద్రవ్యాల దుర్వినియోగం... అక్రమ రవాణా దినోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో కలసి గుంటూరులో వాక్‌థాన్

గుంటూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రజా చైతన్యంతోనే డ్రగ్స్, గంజాయి కట్టడి చేయగలమని ముఖ్యమంత్రి చంద్ర బాబు తెలిపారు. అంతర్జాతీయ మాదకద్ర వ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరులోని శ్రీ కన్వెన్షన్‌లో గురువారం జరిగిన అవగాహన సభలో సీఎం ప్రసంగించారు. గతంలో ఉమ్మడి, ఆ తర్వాత విభజన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని, అయితే ఈసారి యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ గంజాయి అత్యంత ప్రమాదకరంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి, డ్రగ్స్‌పై ప్రత్యేక దృష్టి సారించి ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. గూగుల్, శాటిలైట్, డ్రోన్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గంజాయి సాగును పూర్తిగా తుడిచి వేశామన్నారు. గతంలో రౌడీయిజం, ముఠా కక్షలు, మత విద్వేషాలను పూర్తిగా అరికట్టామన్నారు. గత వైసీపీ పాలకులు గంజాయి సాగులో దేశంలోనే ఏపీని నెంబర్ వన్ స్థానంలో నిలపగా తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి, డ్రగ్స్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అత్యంత ప్రమాదకరమైన డ్రగ్స్, గంజాయి కట్టడి చేయాలంటూ తాము పోరాడితే జగన్ ఒక్కరోజు కూడా స్పందించలేదన్నారు. గంజాయి పండించే వ్యక్తులు, అక్రమ రవాణా చేసేవారు, వాటికి బానిసలైన అందరిపైనా యుద్ధం ప్రకటిస్తున్నానన్నారు. అటువంటి వారు ఇకనైనా మారాలని, లేదంటే రాష్ట్రం వదిలి (మిగతా 8లో)



మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగిన ర్యాలీలో పాల్గొన్న ప్రజానీకం



ఎన్‌సీసీ క్యాడెట్లు విద్యార్థులతో ర్యాలీలో పాల్గొన్న సీఎం చంద్రబాబు



జ్యోతి వెలిగించి సభను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, హోం మంత్రి అనిత, చిత్రంలో సీఎం చంద్రబాబు, మంత్రి సంధ్యారాణి

8

విద్యుత్ శాఖ.. సర్కిల్స్ పునర్విభజన

- గుంటూరు, సీఆర్‌డీఏ, బాపట్ల, పల్నాడు సర్కిల్స్‌లో సబ్ డివిజన్‌ల మార్పులు
- సీఆర్డీయే సర్కిల్‌లో కొత్తగా అమరావతి క్యాపిటల్ డివిజన్ ఏర్పాటు

6

రేవేంద్రపాడు విద్యార్థినికి మంత్రి లోకేశ్ ఆర్థిక సాయం

- అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు మెజార్టీకి సమానమైన రూ.91,413 అందజేత

పొగాకు ఉత్పత్తి లక్ష్యం కుదింపు

- 2025-26 పంట కాలానికి 142 మిలియన్ కేజీల పరిమాణం నిర్ధారణ
- గత ఏడాదితో పోల్చితే 25 మిలియన్ కేజీలను తగ్గించిన పొగాకు బోర్డు
- ధర పతనం కావడమే కారణమని బోర్డు సమావేశంలో నిర్ణయం

8

పోలీసు శాఖకు కృత్రిమ మేధ

- ఇన్నోవేటివ్ హ్యాకథాన్-2025కి గుంటూరు వేదిక
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, హోం మంత్రి, డీజీపీ

నిషా ముక్త్ భారత్‌లో ఎంపీ తెన్నేటి

బాపట్లలో భారీ ర్యాలీ.. విద్యార్థుల మానవహారం



బాపట్ల అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారం

మత్తు వదిలితే ఉజ్వల భవిత

బాపట్ల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించినప్పుడే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంపీ, లోక్‌సభ ప్యానల్ స్పీకర్, హోమ్ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం బాపట్లలో నిషాముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై పోలీసులు, వివిధశాఖల అధికారులు బాపట్లలో చేపట్టిన భారీ ర్యాలీని ఎంపీ కృష్ణప్రసాద్, కలెక్టర్ జె.వెంకటమురళి ప్రారంభించారు. అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారం నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గంజాయి ఉత్పత్తి, వాడకం, విక్రయం, రవాణా నేరమన్నారు. సంఘవిద్రోహ శక్తులు అక్రమార్జన కోసం పిల్లలకు బలవంతంగా అలవాటు చేస్తున్నారని ఇలాంటి దుశ్చర్యలను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను ఛిద్రం చేసుకోవద్దని కలెక్టర్ జె.వెంకటమురళి విద్యార్థులు, యువతకు సూచించారు. మాదకద్రవ్యాల తయారీ, వినియోగం, రవాణాపై 1972 టోల్‌ఫ్రీ నెంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. చెడును విడిచి పెట్టటం, మంచి విషయాలపై పిల్లలకు మార్గనిర్దేశం చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం 80 శాతం మేర గంజాయి కేసులు తగ్గాయని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, బావుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, ఆర్డీవో పి.గ్లోరియా, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, డీఈవో ఎస్.పురుషోత్తం, తహసీల్దార్ షేక్.సలీమా తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడీ తదితరులు

- ఊపందుకోనున్న భవన నిర్మాణాలు
- క్రిమినల్ కేసుల నుంచి ఎల్‌టీపీలకు మినహాయింపు
- సెట్ బ్యాక్ స్థలం తగ్గింపు.. నిర్మాణదారులకు ఊరట
- భవనాల ప్లాన్‌లు దాఖలు చేస్తున్న లైసెన్సుడ్ ఇంజనీర్లు



నిబంధనలు సడలింపు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పట్టణ భవన నిర్మాణాల్లో కొత్త నిబంధనలను ప్రభుత్వం సడలించింది. ట్రాఫిక్, డ్రెయినేజీ సమస్యలు తీర్చే దిశగా ప్రభుత్వం నిర్మాణాలకు కొత్త నిబంధనలు విధించిన విషయం తెలిసిందే. ఇవి నిర్మాణ రంగానికి గుదిబండగా మారడంతో ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో నిబంధనలను సమీక్షించి కొన్నింటిని సవరిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రధానంగా భవన నిర్మాణంలో వదలాల్సిన స్థలానికి (సెట్ బ్యాక్) మినహాయింపు ఇచ్చింది. భవన నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ టౌన్ ప్లానర్స్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసే విధానాన్ని విరమించుకుంది. కొత్త నిబంధనలతో భవన నిర్మాణాలకు ప్లాన్ దరఖాస్తులు కొన్ని నెలలుగా నిలిచిపోయాయి. నిబంధనలు సడలింపు చేయడంతో ప్లాన్‌ల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. దీంతో తిరిగి భవన నిర్మాణాలు ఊపందుకునే పరిస్థితులు నెలకొనున్నాయి.

నిలిచిన నిర్మాణాలు

కొత్త నిర్మాణాలకు ప్లాన్ ఆన్‌లైన్‌లో దాఖలు చేసేందుకు లైసెన్స్ టౌన్ ప్లానర్స్ (ఎల్‌టీపీ)కు పూర్తి అధికారాలను ప్రభుత్వం ఇచ్చింది. ప్లాన్‌ను అతిక్రమించి భవనం నిర్మిస్తే అందుకు ఎల్‌టీపీలను బాధ్యులను చేసింది. దీంతో యజమానులు ప్లాన్‌లు మంజూరు కాక కొత్త ఇళ్ల నిర్మాణాలు (మిగతా 8లో)

ఆడుదాం ఆంధ్రా.. అవినీతిమయం

- ఉమ్మడి గుంటూరు జిల్లాలో కోట్లలో అక్రమాలు
- ఇప్పటికే 28 మండలాల్లో విజిలెన్స్ విచారణ పూర్తి
- 10 రోజుల్లో విచారణ కొలిక్కి.. ప్రభుత్వానికి నివేదిక?
- భోజనాల్లో రూ.50 లక్షలు హాంఫట్.. క్రికెట్ కిట్లు మాయం



సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

గుంటూరు సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆడుదాం.. ఆంధ్రా అంటూ రూ.కోట్లు కొట్టేశారు. ఆటలకు ప్రాధాన్యం అంటూ ప్రభుత్వ సొమ్ములను బొక్కేశారు. ఆడుదాం ఆంధ్రాపై అప్పట్లోనే అనేక ఆరోపణలు రాగా కూటమి ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. దీంతో ఆడుదాం ఆంధ్రాలో చోటుచేసుకున్న అవినీతి వ్యవహారాలు వెలుగుచూస్తున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా వేదికగా రూ.కోట్లలో అక్రమాలు జరిగినట్లు తేలింది. స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆడుదాం ఆంధ్రాలో నేతలు, అధికారులు అందిన కాడికి దండుకున్నారన్న ఆరోపణలు విజిలెన్స్ విచారణలో వెలుగుచూస్తున్నాయి. కాగా ఇప్పటికే 28 మండలాల్లో (మిగతా 8లో)



అప్పట్లో పంపిణీ చేసిన నాసిరకం క్రికెట్ బ్యాట్‌లను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

పులిచింతల సమాచారం

అచ్చంపేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో గురువారం 19.91 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. రెండు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుందన్నారు.

43,848 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 44,633 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 43,848 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 10,563 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9800	11000
334	9500	13000	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	10000	13300	334	9500	13000
273	----	-----	నెంబరు. 5	10000	13400
341	10000	13200	273	----	----
4884	---	---	341	10000	13500
సూపర్ 10	---	---	సూపర్ 10	----	----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	13500	తేజ	10000	13600
షార్క్-1	---	---	బ్యాడిగి	10000	13000
బ్యాడిగి	10000	13000	దేవనూరు డీలక్స్	----	----
దేవనూరు డీలక్స్	10000	12800	తాలుకాయలు	4500	7000

అధ్యాపకురాలు సురేఖకు డాక్టరేట్



గుంటూరు (విద్య) జూన్ 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక నల్లపాడు ఎంబీటీ ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకురాలు నార్నే సురేఖకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. వర్సిటీ పరిశోధన విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ కొల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో "ఆప్టిమైజేషన్ ఆఫ్ ప్రిన్సిపల్ డైమెన్షన్స్ ఆఫ్ ఏ రేడియల్ ఫ్లో గ్యాస్ టర్బైన్ రోటర్ యూజింగ్ జెనెటిక్ అల్గోరిథం అండ్ యాంట్ కాలనీ ఆప్టిమిగేషన్ అల్గోరిథం" అంశంపై చేసిన పరిశోధనకు ఏఎన్‌యూ పీహెచ్‌డీ ప్రకటించినట్లు సురేఖ తెలిపారు. ఆమెను కళాశాల ప్రిన్సిపల్ టి.శేఖర్, మెకానికల్ విభాగం అధిపతి వీవీ కోటేశ్వరరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

మత్తులో ముంచేస్తున్నారు..!

మెథలీన్ డైయాక్సీ ఎన్ మెథాఫెటమైన్ (ఎండీఎంఏ).. విద్యా నిలయాల్లోకి చేరిందా? ఇంజనీరింగ్, ఇతర కళాశాలల్లో విద్యార్థులు ఈ డ్రగ్‌ను వాడుతున్నారా? తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బును దీనికోసం వెచ్చిస్తున్నారా? అంటే అవుననే సమాధానమే వస్తుంది. ఢిల్లీ-విజయవాడ ఎండీఎంఏ డ్రగ్ కేసులో తవ్వేకొద్దీ కొత్త విషయాలు బయటకొస్తుండగా, తాజాగా కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని ప్రముఖ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల పేర్లు పోలీసుల చేతికి చిక్కాయి.

- విద్యార్థులే టార్గెట్‌గా నగరానికి డ్రగ్స్ సరఫరా
- ఎండీఎంఏ కేసులో బయటపడుతున్న నిజాలు
- ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు
- ఢిల్లీ-విజయవాడ డ్రగ్స్ సరఫరా చేసింది వీరే..
- నిందితులతో తరచూ మాట్లాడుతున్న 50 మంది
- అంతా కృష్ణా, గుంటూరు జిల్లాల విద్యార్థులే..
- విద్యార్థులు, తల్లిదండ్రులకు పోలీసుల పిలుపులు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఢిల్లీ నుంచి విజయవాడకు ఎండీఎంఏ డ్రగ్‌ను తీసుకొచ్చిన కేసులో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన 50 మంది విద్యార్థుల పేర్లు బయటకొస్తున్నాయి. ఈ కేసులో మొత్తం ఐదుగురిని టాస్క్‌ఫోర్స్ పటమట పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కాగా, నిందితుల సెల్‌ఫోన్లను విశ్లేషించగా, విద్యార్థుల జాతకాలు బయటపడ్డాయి. ఈ విద్యార్థులంతా వివిధ కళాశాలల్లో చదువుతున్నట్టు పోలీసులు గుర్తించారు. ఇప్పుడు వారందరినీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి పిలిపించాలని నిర్ణయించారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులనూ పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వాలని భావిస్తున్నారు.

ఆ ముగ్గురే..

ఢిల్లీ నుంచి కొరియర్ ద్వారా హైదరాబాద్‌కు ఈ డ్రగ్‌ను రప్పించుకుని, అక్కడి నుంచి నగరానికి తీసుకొస్తున్న తిరుమలశెట్టి జీవన్‌కుమార్, బొంతు నితీష్‌కుమార్, తూలిమెల్లి తరుణ్‌ప్రసాద్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వారికి ఢిల్లీలోని నోయిడాకు చెందిన రింకీ ఈ సరుకును పార్శిల్ చేస్తున్నాడని నిర్ధారణైంది. ఈ ముగ్గురు నిందితుల్లో జీవన్‌కుమార్ ఎండీఎంఏను రప్పించడంలో కీలకంగా వ్యవహరించాడు. పామర్రుకు చెందిన మనోహర్ అనే యువకుడు ఈ ఎండీఎంఏ రుచిని తనకు చూపించినట్టు జీవన్‌కుమార్ అంగీకరించాడు. దీంతో మనోహర్‌తో పాటు మరో నిందితుడిని కొద్దిరోజుల క్రితం పటమట పోలీసులు అరెస్టు చేశారు.

విద్యార్థులే టార్గెట్‌గా..

విద్యార్థులే టార్గెట్‌గా జీవన్‌కుమార్ ఎండీఎంఏ డ్రగ్‌ను విక్రయించినట్టు దర్యాప్తులో తేలింది. తొలివిడతలో అరెస్టైన ముగ్గురు నిందితుల్లో తరుణ్‌ప్రసాద్ పెనమలూరు మండలం గంగూరులో ఉన్న ఓ ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నాడు. ఈ ముగ్గురు నిందితుల సెల్‌ఫోన్లను పోలీసులు ఫోరెన్సిక్ ల్యాబ్‌లో విశ్లేషించారు. వారి సీడీఆర్ (కాల్ డేటా రికార్డు)ను పరిశీలించారు. ఈ ముగ్గురికి తరచూ 50 నెంబర్ల నుంచి ఫోన్లు రావడం, వెళ్లడం జరిగినట్టు గుర్తించారు. ఈ 50 నెంబర్లు ఎవరి పేర్ల మీద ఉన్నాయో పోలీసులు కూపీ లాగారు. వారంతా వివిధ కళాశాల్లో చదువుతున్నారని తేలింది. అందులో కొంతమంది ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో, మరికొంతమంది ప్రైవేట్ డిగ్రీ కళాశాల్లో చదువుతున్నట్టు గుర్తించారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆ జాబితాను సిద్ధం చేశారు. దీన్ని పోలీసు ఉన్నతాధికారుల ముందు పెట్టినట్టు తెలిసింది. వారి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని నిర్ణయించారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి పంపి కౌన్సెలింగ్ చేయాలని భావిస్తున్నారు. ఈ విద్యార్థులంతా ఏడాదిగా ఈ ముగ్గురు నిందితులతో సంభాషిస్తున్నట్టు సమాచారం. ఇలా ఎండీఎంఏను తీసుకున్న వారిలో గుంటూరు జిల్లాకు చెందిన విద్యాసంస్థల్లోని విద్యార్థులు కూడా ఉన్నారు. తల్లిదండ్రులు ఇచ్చే రూ.100, రూ.200తో ఈ ఎండీఎంఏ కొంటున్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా, ఆ విద్యార్థులంతా ఏయే కళాశాలల్లో చదువుతున్నారో తెలుసుకుని వాటి యాజమాన్యాలకు పోలీసులు నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది.

మల్లాదిలో పామాయిల్ ప్లాంటేషన్

మల్లాది(అమరావతి) జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లాదిలో పామాయిల్ మెగా ప్లాంటేషన్, సాగుపై రైతులకు గురువారం అవగాహన సదస్సును ఉద్యాన శాఖ నిర్వహించింది. జిల్లా ఉద్యాన అధికారి ఐ.వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలోని ఎనిమిది మండలాల్లో పామాయిల్ సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. మల్లాదిలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా 10 ఎకరాల్లో మొక్కలు నాటినట్లు తెలిపారు. వంద శాతం రాయితీతో హెక్టార్‌కి 150 మొక్కలు చొప్పున అందజేస్తున్నట్లు వెల్లడించారు. విదేశీ మొక్కకు రూ.193, దేశీయ మొక్కకు రూ.133 లెక్కన మొత్తం రూ.29 వేల రాయితీ లభిస్తున్నట్లు చెప్పారు. రైతులు డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకోవాలని సూచించారు. సాగు చేయదలచుకున్న రైతులు కచ్చితంగా నీటి వసతి, బోరు సదుపాయం, వేసవిలో నీళ్లు ఉంటేనే సాగు చేసుకోవాలన్నారు. డాట్ సెంటర్ శాస్త్రవేత్త నగేష్, పెద కూరపాడు ఉద్యాన అధికారి ఎస్.సురేష్, ఏఓ అహ్మద్, అమరా వతి కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, మేనేజర్ ఎం.నవీన్ పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	106, 114, 125
చికెన్ విత్ స్కిన్(కిలో)	204.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	214.00

రేవేంద్రపాడు విద్యార్థినికి మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సాయం


అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు మెజార్టీకి సమానమైన రూ.91,413 అందజేత

దుగ్గిరాల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటిన రేవేంద్రపాడు విద్యార్థిని గంపా ఉమామహేశ్వరికి రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ రూ.91,413 ఆర్థిక సాయం అందజేశారు. ఈ నగదు సంఖ్య అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా లోకేశ్ సాధించిన రికార్డు మెజార్టీకి సమానం. ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవేంద్రపాడు వచ్చిన నారా లోకేశ్ హైస్కూల్‌లో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థినికి నగదు బహుమతి అందిస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రేవేంద్రపాడుకు చెందిన గంపా ఉమామహేశ్వరి 575 మార్కులతో మండల ప్రథమ ర్యాంకు సాధించింది. ఎంపీటీసీ కొప్పుల మధుబాబు, హెచ్‌ఎం బట్టి వెంకటకృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉమామహేశ్వరికి నగదు అందజేస్తున్న మంత్రి నారా లోకేశ్

క్వారీలపై ఆర్డీవో మధులత విచారణ



క్వారీయింగ్ జరుపుతున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

యడ్లపాడు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పరపాలెం గ్రామ పరిధిలోని కొండ క్వారీల్లో విచక్షణా రహిత క్వారీయింగ్‌పై గ్రామస్తులు సోమవారం నరసరావుపేట కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన గుంజి శ్రీనివాసరావు మరో 24 మంది క్వారీయింగ్ వల్ల తమకు కలిగే నష్టాలను కలెక్టర్‌కు వివరించారు. దీంతో స్పందించిన కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీవో మధులత గురువారం క్వారీలను సందర్శించారు. క్వారీయింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఫిర్యాదుదారులను పిలిచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్వారీలలో నిబంధనలకు విరుద్ధంగా భూగర్భం లోతుల్లోకి మైనింగ్ చేస్తున్నారని, విచక్షణా రహితంగా ఎప్పుడు పడితే అప్పుడు భారీ బ్లాస్టింగ్‌లు చేస్తున్నారని, అనుమతులు 7 క్వారీలకు మాత్రమే తీసుకుని 34 క్వారీలలో మైనింగ్ చేస్తున్నారని వివరించారు. దీంతో తమ ఇళ్ల గోడలు, స్లాబులు పగుళ్లు ఇస్తున్నాయని వాపోయారు. మైనింగ్ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ కల్యాణి, సర్వేయర్ రవితేజ క్వారీయింగ్ నిబంధనలపై ఆర్డీఓ ప్రశ్నించారు. ఉప్పరపాలెం కొండలలో 34 క్వారీలు ఉన్నాయని, వీటిలో 7 క్వారీల యజమానులు మాత్రమే క్వారీయింగ్ జరుపుతున్నారన్నారు. ఎంత లోతు వరకు మైనింగ్ చేయవచ్చన్న నిబంధనపై స్పష్టంగా చెప్పలేకపోవడంతో పూర్తి సమాచారం, రికార్డులు తీసుకుని కార్యాలయానికి రావాలని ఆదేశించారు. కాగా, భారీ ఎత్తున బ్లాస్టింగ్ జరుగుతుంటే ఏంచేస్తున్నారంటూ ఎంపీడీవో, పంచాయితీ కార్యదర్శిని ఆర్డీవో నిలదీయడంతో వారు బిక్కమొఖం వేశారు. తహసీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో హేమలతాదేవి, మండల సర్వేయర్ సురేంద్ర తదితరులు ఉన్నారు.

మతి స్థిమితం లేకపోవడంతోనే ఆత్మహత్యాయత్నం

● తోట గోపి తల్లిదండ్రులు



వివరాలు వెల్లడిస్తున్న గోపి తల్లిదండ్రులు

తెనాలి రూరల్, జూన్26 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లిలోని మాజీ సీఎం జగన్ ఇంటి ఎదుట బుధవారం మండలంలోని నందివెలుగు గ్రామానికి చెందిన తోట గోపి అనే వ్యక్తి పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం విధితమే. అయితే అతనికి మతి స్థిమితం లేదని తల్లిదండ్రులు తోట శ్రీనివాసరావు, మల్లేశ్వరి తెలిపారు. ఈ ఘటన రాజకీయ కక్షతోనే జరిగిందన్న ఆరోపణలతో బాధితుడి తల్లిదండ్రులు స్పందించారు. తమ కుమారుడు ఎప్పుడూ ఇంటి పట్టునే ఉంటాడని మతి స్థిమితం కూడా సరిలేదన్నారు. పోలీసులు ఫోన్ చేసి గోపి ఆత్మహత్యాయత్నం చేశాడని తెలపడంతో షాక్‌కు గురయ్యామని చెప్పారు. పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి పంపారన్నారు. తాము ఏ పార్టీకి చెందిన వారం కాదని స్పష్టం చేశారు. గోపీని వెన్ను భాగంలో నొప్పి కారణంగా చికిత్సకు తీసుకువెళ్తున్నట్లు వివరించారు. తమ బిడ్డను కాపాడిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

తెనాలి ఐటీఐలో జాబ్ మేళా రేపు

తెనాలి అర్బన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): తెనాలి ఐటీఐలో శనివారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రావిచిన వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసీ, పీజీ విద్యార్థులు సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 78937 89361 నంబరుకు సంప్రదించాలని పేర్కొన్నారు.

మైనర్‌తో అసభ్య ప్రవర్తన.. మూడేళ్ల జైలు

గుంటూరు లీగల్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): మానసిక ఎదుగుదల లేని మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పెదవడ్లపూడి గ్రామంలోని చైతన్య నగర్‌కు చెందిన రామశేషు అనే నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం గురువారం తీర్పునిచ్చారు. 2019 సెప్టెంబర్ 8న ఉదయం 10.30 గంటలకు మానసికంగా ఎదుగుదల లేని మైనర్ బాలిక తన స్నేహితులతో ఆడుకుంటూ ఉంది. నిందితుడు రామ శేషు పొలం పనులకు వెళ్లి తిరిగి వస్తూ బాలికను దగ్గరకు పిలిచి కౌగిలించుకున్నాడు. బాలిక కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు రాగా రామ శేషు అక్కడి నుంచి పరారయ్యాడు. ఆ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు మంగళగిరి రూరల్ పోలీసులు రామ శేషుపై కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

కన్సల్టెంట్ ఉద్యోగావకాశాలు

గుంటూరు సిటీ, జూన్ 26(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగంలో లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. తొమ్మిది నెలల కాలానికి గాను రూ.20 వేల జీతంతో ఈ ఉద్యోగాల నియామకం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. డిగ్రీ కలిగిన అభ్యర్థులు ఈ ఉద్యోగానికి అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తులు ఈ నెల 28వ తేదీ వరకు స్వీకరిస్తామని పేర్కొన్నారు. వివరాలకు 72078 60902కు సంప్రదించాలని తెలిపారు.

జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్‌లో సాదియాకు స్వర్ణం



పతకాలతో సాదియా

మంగళగిరి సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కర్ణాట కలోని దావన్‌గిరిలో జరుగుతున్న జూనియర్ నేషనల్ ఎక్విప్డ్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఏపీ తరఫున ప్రాతినిధ్యం వహించిన గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి షేక్ సాదియా అల్‌మాస్ స్వర్ణ పతకం సాధించింది. సాదియా స్క్వాట్‌లో 200.5 కిలోల బరువును ఎత్తి స్వర్ణ పతకంతోపాటు జాతీయ స్థాయిలో సరికొత్త రికార్డు నెలకొల్పింది. బెంచి ప్రెస్‌లో 97.5 కిలోల బరువును ఎత్తి స్వర్ణం, డెడ్ లిఫ్ట్‌లో 185.5 కిలోల బరువును ఎత్తి స్వర్ణం.. ఓవరాల్‌గా 483.5 కిలోల బరువును ఎత్తి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. జూనియర్ నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రెండు జాతీయ రికార్డులు సాధించి నాలుగు బంగారు పతకాలతో సత్తా చాటిన సాదియా అల్‌మాస్‌ను పవర్ లిఫ్టింగ్ ఇండియా అధ్యక్షుడు సతీశ్, ప్రధాన కార్యదర్శి జోసెఫ్, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మాకుల విజయభాస్కరరావు, షేక్ సంధాని, వైస్ చైర్మన్ ఆర్ఎన్ వంశీకృష్ణ, సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సకల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, అధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు మద్ది ప్రభాకర్ అభినందించారు.

ప్రజా చైతన్యంతోనే మాదక ద్రవ్య రహిత సమాజం

గుంటూరు కార్పొరేషన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రజా చైతన్యంతో.. బలమైన రాజకీయ సంకల్పంతోనే మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించుకోగలమని జార్ఖండ్ మాజీ డీజీపీ మండవ విష్ణువర్ధనరావు పేర్కొన్నారు. గురువారం గుంటూరు జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ మానవ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చర్చా గోష్ఠి జరిగింది. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి ఎంవీ రావు మాట్లాడుతూ..సంఘటితంగా డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని, ఫిలిప్పీన్స్ లాంటి దేశాల్లో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని పేర్కొన్నారు. ఒక వ్యక్తి మత్తుకు బానిసైతే ఆ కుటుంబం పతనమవుతుందన్నారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడు తూ.. మాదక ద్రవ్యాల దుర్వినియోగంలో భారతదేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండగా, ఏపీ రెండో స్థానం లో ఉందని తెలిపారు. ప్రపంచంలో మత్తు పానీయాలకు 80 కోట్లు, ఇండియాలో 15 కోట్లు, ఏపీలో 80 లక్షల మంది అలవాటు కలిగి ఉన్నట్లు గణాంకాలు వెల్లడించారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ.. సమాజం మొత్తం ఉద్యమిస్తేనే మాదక ద్రవ్యాల రహితం సాధ్యమవుతుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడతూ.. ప్రభుత్వం మత్తుపదార్థాల నివారణకు కృషి చేయాలని కోరారు. సీపీఎం కార్యదర్శి నేతాజీ, మానవత చైర్మన్ రమేష్, కార్యదర్శి సతీష్, నేస్తం సహవ్యవ స్థాపకుడు ధనుంజయ్ రెడ్డి, అడ్వకేట్ కృష్ణ, కోవిడ్ ఫైటర్స్ నేత ముజీబ్ ప్రసంగించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భట్టిప్రోలు (కొల్లూరు), జూన్ 26(ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఏఈ శాంతకుమారి గురువారం తెలిపారు. మండలపరిధిలోని పల్లెకోన ఫీడర్ పరిధిలో సూరేపల్లి, వేమవరం, కోనేటిపురం, పడమటివారిపాలెం, తాతావారిపాలెం, పల్లెకోన, ఆళ్లమూడి, రాచూరు, జంపనివారిపాలెం, పెదపులివర్రు ఫీడర్ పరిధిలో ఓలేరు, కన్నెగంటివారిపాలెం గ్రామాల్లో ఉదయం 8నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

మితిమిరిన వేగం ప్రమాదకరం

● ఎస్‌ఐ వెంకటశివకుమార్

పిట్టలవానిపాలెం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఆటోడ్రైవర్లు అతి వేగంగా వెళ్ల కూడదని, ప్రమాదాల భారీన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆటోడ్రైవర్లకు చందోలు ఎస్‌ఐ ఎం.వెంకటశివకుమార్ సూచించారు. మండలంలోని రెడ్డిపాలెం టోల్‌ప్లాజాలో గురువారం ఆటోడ్రైవర్లకు ద్విచక్రవాహనదారులకు వాహనాలు అవగాహన కల్పించారు.

● గ్రామాలలో ప్రశాంత వాతావరణం ఉండేలా ప్రజలు సహకరించాలని ఎస్ ఎం. వెంకటశివకుమార్ అన్నారు. మండలంలోని పుచ్చుకుర్తివారిపాలెంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టపరంగా ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

అమృతలూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవితేజ గురువారం తెలిపారు. మండల పరిధిలోని గోవాడ గ్రామం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సత్తెనపల్లికి చెందిన గుంజి అంకమ్మరావు అనే వ్యక్తి మృతి చెందిన విషయం విదితమే. ఈ ఘటనపై ఎస్‌ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అంకమ్మరావు, కుంచాల కృష్ణ అనే ఇరువురు ద్విచక్రవాహనంపై చెరుకుపల్లి వెళ్లుతున్నారు. లారీకి ఓవర్ టేక్ చేస్తున్న సమయంలో చెరుకుపల్లి నుంచి వస్తున్న ద్విచక్ర వాహనదారుడు ఢీ కొన్నాడు. ఈ క్రమంలో అంకమ్మరావు లారీకి తగలడంతో ఘటనలో అంకమ్మరావు మృతి చెందడంతో తండ్రి శేషు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అవగాహనతోనే మత్తుపదార్థాల నియంత్రణ : సీనియర్ న్యాయవాది

బాపట్ల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించటం ద్వారానే నియంత్రణ సాధ్యమని సీనియర్ న్యాయవాది ఊట్ల రామారావు తెలిపారు. బాపట్ల మండల లీగల్ సర్వీస్‌కమిటీ ఆధ్వర్యంలో బాపట్ల మున్సిపల్ జూనియర్ కళాశాల నందు గురువారం డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ప్యానల్ న్యాయవాది దగ్గుమల్లి కిరణ్‌కుమార్ అధ్యక్షత వహించగా సీనియర్ న్యాయవాది మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకానికి చిన్న వయస్సులోనే అలవాటు పడితే మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.

రైతులు భూసర్వేను సద్వినియోగం చేసుకోవాలి

● తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు

పిట్టలవానిపాలెం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు అన్నారు. పిట్టలవానిపాలెం మండలప్రజాపరిషత్ కార్యాలయంలో మండలపరిషత్ సర్వసభ్య సమావేశం మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు దొంతిరెడ్డి సింధు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని పిట్టువారిపాలెం, జీఎస్‌పాలెం, ఖాజీపాలెం, పిట్టలవానిపాలెం గ్రామాల్లో జరుగుతున్న రీసర్వేలో భాగంగా ఆయా గ్రామపంచాయతీలకు చెందిన రైతులు భూసర్వే చేయించుకోవాలని తెలిపారు. రైతులు సర్వే అధికారులకు సహకరించాలన్నారు. కోమలి గ్రామసచివాలయం నందు రైతులు భూసర్వే కార్యక్రమాన్ని పూర్తిచేసుకున్నట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, ఆయాగ్రామాల సర్పంచులు, మండలస్థాయి అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వెలుగు కార్యాలయ నూతన ఏపీఎంగా చిన్నయ్య

పిట్టలవానిపాలెం, జూన్ 26(ఆంధ్రజ్యోతి) : పిట్టలవానిపాలెం మండల వెలుగు కార్యాలయ ఏపీఎంగా ఆర్ చిన్నయ్య ఉద్యోగ బాధ్యతలు గురువారం చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఏపీఎం సంతోష్‌కుమార్ అమర్తలూరు మండలానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన చిన్నయ్య మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల బలోపేతంతో పాటు వారి ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వపరంగా డ్వాకా రుణాలు, స్త్రీనిధి రుణాలు అందించి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునందించాలి : ఆర్డీవో

రేపల్లె, జూన్ 26(ఆంధ్రజ్యోతి): పట్టణ ఆదర్శవేదిక ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణకు, పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు విరివిగా నాటాలని ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈఏడాది కూడా మొక్కలు నాటేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు. అలాగే రహదారుల వెంట నాటే మొక్కల రక్షణకు దాతల సహకారంతో ట్రీగార్డ్‌ల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. దీని కోసం మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేద్దామని ఆమె తెలిపారు. అలాగే ఆర్డీవో రామలక్ష్మి చేతులమీదుగా వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు.

బస్టాండ్ స్థలాలు.. ఆక్రమణ

● బస్సులు రాకపోవడంతో నిరుపయోగంగా మారిన తీరు
● రోడ్ల మీదనే ఎదురుచూడాల్సిన దుస్థితి
● పట్టించుకోని అధికారులు
● స్థలదాతల స్ఫూర్తికి తూట్లు



ఐలాండ్ సెంటర్‌లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు



చెరుకుపల్లిలో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్

చెరుకుపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): లక్షలాది రూపాయలతో నిర్మించిన బస్టాండ్‌లు బస్సుల రాకపోవడంతో నిరుపయోగంగా మారాయి. 1984లో తెనాలిరోడ్డులో బస్టాండ్ నిర్మాణానికి సిటిజన్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఎకరం ఇరవై ఐదు సెంట్ల భూమిని బస్టాండ్ నిర్మాణానికి అందించింది. అయితే బస్టాండ్ నిర్మాణం పూర్తిచేశారు. అప్పటి హోంశాఖ మంత్రి కోడెల శివప్రసాద్‌రావు ప్రారంభించారు. ప్రారంభం అనంతరం కొన్ని సంవత్సరాలు మాత్రమే బస్సులు బస్టాండ్‌కు వచ్చాయి. పది సం వత్సరాలుగా బస్సులు బస్టాండ్‌కు రాకపోవడంతో స్థలం ఆక్రమణలకు గురవుతుంది. అంతేకాక రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని బస్టాండ్ పక్కన నివాసం ఉంటున్న ప్రజలు తెలుపుతున్నారు. బస్సులు రాకపోవడంతో మద్యంప్రియులు మందుతాగి గొడవలు చేసిన సంఘటనలు చాలా ఉన్నాయని వారు వాపోతున్నారు. మరొక బస్టాండ్ ఖాదర్‌ఖాన్ హాస్పిటల్ సమీపంలో నిరుపయోగంగా ఉంది. ఈ బస్టాండ్ స్థలాన్ని గతంలో పలువురు ఆక్రమించుకోవాలని ప్రయత్నించితే అప్పట్లో రేపల్లె ఆర్‌టీసీ బస్సులు రాకపోకలను కొద్ది రోజులు సాగించారు. బస్టాండ్‌లకు బస్సులు రాకపోవడంతో కోట్లాది రూపాయల స్థలం కబ్జాకు గురవుతుందేమోనని స్థలాన్ని ఇచ్చిన వారు వాపోతున్నారు. బస్సుల కోసం చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్లో రోడ్డుపై నిలబడి బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొందని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. బస్టాండ్‌లలో సౌకర్యాలు ఉన్నా ఆర్‌టీసీ అధికారులు మాత్రం బస్టాండ్‌లను పట్టించుకోవడం లేదని ప్రయాణికులు విమర్శిస్తున్నారు. రోడ్డు పక్కన నిలబడి బస్సులు ఎక్కిదిగే క్రమంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు లేకపోలేదు. ఇకనైనా తెనాలి, రేపల్లె డిపోల బస్సులను బస్టాండ్‌లకు వచ్చే విధంగా చొరవ చూపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రాష్ట్రాన్ని అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం

● ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



కొల్లూరు బస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు, మురళీకృష్ణ, సీఐ వీరాంజనేయులు, సిబ్బంది

కొల్లూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి) : గంజాయి ఆంధ్ర ప్రదేశ్‌గా పడిన మచ్చను తొలగించి అన్నపూర్ణ ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు ప్రారంభించారని ఎమ్మెల్యే నక్కా ఆనం దబాబు తెలిపారు. గురువారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వివేకా స్కూల్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చిందని, యువతను మాదక పదార్థాలకు బానిసలుగా మార్చి వారి జీవితాలను నాశనం చేసిందన్నారు. కూటమి మాదక ద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక మంత్రుల కమిటీ నిత్యం పర్యవేక్షిస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, సీఐ వీరాంజనేయులు, ఎస్‌ఐ అమరవర్ధన్, ఏఎస్‌ఐ అర్జున్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాయితీపై వరి విత్తనాలు పంపిణీ

రాయితీపై బీపీటీ వరి విత్తనాలను ఎమ్మెల్యే ఆనందబాబు రైతులకు అందజేశారు. గురువారం కొల్లూరులోని రైతు సేవాకేంద్రం-2లో వరి విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం మండలానికి 250 క్వింటాళ్ల బీపీటీ-5204 రకం విత్తనాలను సరఫరా చేసిందన్నారు. కార్యక్రమంలో మైనేని మురళీకృష్ణ, డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ కోటేశ్వరరావు, ఏవో నరేంద్రబాబు, ఏఈవోలు ప్రభాకరరావు, వంశీ, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

వేమూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని వేమూరు, కొల్లూరు, అమృతలూరు మండలాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే ఆనందబాబు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వేమూరు మండలం, చావలి గ్రామానికి చెందిన విష్ణుమొలకల సీతారామమ్మకు రూ.55,026, అమృతలూరు మండలం కూచిపూడి గ్రామానికి చెందిన జాస్తి బేబి సరోజినికి రూ.48636, కొల్లూరు మండలం రావికంపాడు గ్రామానికి చెందిన దొడ్డపనేని రాజేంద్రప్రసాద్‌కు రూ.87,505ల చెక్కులను అందించారు. తమకు సహకారాన్ని అందించినందుకు వారు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గంలో 13 ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

● సీడీపీవో లక్ష్మీదేవి

వేమూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో 13 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల భర్తీకి కలెక్టర్ ఆదేశాల మేరకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు అమృతలూరు ప్రాజెక్టు అధికారి లక్ష్మీదేవి తెలిపారు. అమృతలూరు మండలంలోని యడవూరు-2 కేంద్రంలో బీసీ-డీ కేటగిరి, వేమూరు మండలం చావలి-3 కేంద్రంలో ఓసీ ఈడబ్ల్యుఎస్, పెరవలి-3 కేంద్రంలో బీసీ-డీ, పెరవలి పాలెం-1 కేంద్రంలో ఓసీ కేటగిరి కింద పోసులు ఖాళీగా ఉన్నాయన్నారు. భట్టిప్రోలు మండలంలోని భట్టిప్రోలు-12 కేంద్రంలో బీసీ-డీ కొల్లూరు మండలంలోని క్రాప-1 కేంద్రంలో ఓసీ కేటగిరి, చుండూరు మండలం యడ్లపల్లి-1 కేంద్రంలో ఓసీ, వలివేరు-1 కేంద్రం ఎస్సీ, అమృతలూరు మండలం మోపర్రు-2 కేంద్రంలో ఎస్సీ, వేమూరు మండలం జంపని-2లో ఎస్సీ, కొల్లూరు మండలం కొల్లూరు -1లో ఎస్సీ, దోనేపూడి-2 కేంద్రంలో ఎస్సీ చుండూరు మండలం తొట్టెంపూడి-2 కేంద్రంలో ఎస్సీ కేటగిరి కింద ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆయా పోస్టుకు దరఖాస్తు చేసేవారు 7వ తరగతి ఉత్తీర్ణత చెంది ఉండాలి సంబంధించిన మార్కుల లిస్టు దరఖాస్తుకు జతపరచాలి. దరఖస్తు చేసుకునే అభ్యర్థిని అదే గ్రామ పరిధిలో నివాసం కలిగి వివాహిత మహిళ అయి ఉండాలన్నారు.

గిరిజనులకు సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించాలి

● డీఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ



సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు గురించి వివరిస్తున్న డీఎంహెచ్‌వో విజయమ్మ

బాపట్ల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నేషనల్ హెల్త్‌మిషన్ ఆదేశాల మేరకు 40 సంవత్సరాలలోపు ఉన్న గిరిజనులు అందరికి సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్ విజయమ్మ తెలిపారు. ఈ విషయమై గురువారం సీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు, వైద్యాధికారులకు తగు సూచనలు చేశారు. ఇప్పటివరకు జిల్లాలో ఉన్న గిరిజనుల్లో 18,822 మందికి పరీక్షలు నిర్వహించామన్నారు. వారిలో ఎవరికి నిర్ధారణ కాలేదన్నారు. పట్టణంలోని ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి వారికి వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈవ్యాధి వారసత్వంగా వచ్చే రుగ్మతలలో ఒకటి అని పేర్కొన్నారు. వైద్యపరీక్షలు చేయించుకొని తగిన ఉపశమనం పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ మనోజ్, ప్రద్యోత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సైకిల్‌యాత్ర



ప్రపంచ సైకిల్ యాత్రీకుడు ముత్తు సెల్వన్‌కు మొక్క అందజేస్తున్న టీడీపీ నాయకులు

బాపట్ల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సైకిల్ యాత్ర చేపట్టిన ముత్తుసెల్వన్ గురువారం బాపట్ల చేరుకున్నారు. తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన సెల్వన్ 2021లో సైకిల్‌యాత్ర చేపట్టారు. భారతదేశంలోని 23 రాష్ట్రాల్లో యాత్ర పూర్తి చేశారు. అదేవిధంగా నేపాల్, బంగ్లాదేశ్, వియత్నం, థాయిల్యాండ్, బ్యాంకాక్, మయన్మార్‌లో కూడా యాత్ర చేశారు. బాపట్ల మున్సిపల్ కార్యాలయం వద్దకొచ్చిన ఆయనకు స్థానిక టీడీపీ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన సైకిల్‌యాత్ర విశేషాలను వారితో పంచుకున్నారు. కరోన సమయంలో ఆక్సిజన్ లభించక లక్షలాది మంది ప్రజలు మృతి చెందారని ఈ సంఘటన తనను ఎంతో కలిచి వేసిందన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే సంకల్పంతో యాత్రను ప్రారంభించానన్నారు. వెళ్ళిన చోట మొక్కలు నాటుతున్నట్లు చెప్పారు. సెల్వన్‌కు స్వాగతం పలికి మొక్కలు అందించిన వారిలో టీడీపీ నాయకులు భోగిరెడ్డి రమేష్‌రెడ్డి, అల్లం గోపి కృష్ణ, జనసేన నాయకుడు కారుమూరి అంజనేష్ తదితరులు ఉన్నారు.

వేమూరులో మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ



వేమూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

వేమూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : వేమూరులో గురువారం తహసీల్దార్ సుశీల అధ్యక్షతన మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన వీధుల్లో ప్రభుత్వ ఉద్యోగులు నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవీంద్ర, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జేమ్స్, ఆర్ఐ చెన్నాకృష్ణారెడ్డి, ఏవో ప్రేమ్‌సాగర్, వీఆర్వోలు, వీఆర్ఏలు, వీపీఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

● అమృతలూరు (ఆంధ్రజ్యోతి) : మండల పరిధి ఇంటూరులో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం గురువారం నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ తెనాలి కోర్టు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సులో బాగంగా జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో బాగంగా మండల పరిధిలోని ఇంటూరులో గ్రామ ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. కార్యక్రమంలో కోర్టు పీఎల్‌వీ బొర్రు రవీంద్ర, గ్రామస్థులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాల జీవనోపాధికి బాటలు

నగరం, జూన్ 26(ఆంధ్రజ్యోతి): జీవనోపాధి ప్రణాళికలపై మండలానికి 2865 టార్గెట్ ఇచ్చామని బాపట్ల జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కె.శ్రీనివాసరావు అన్నారు. దీనిని మండలంలోని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ అంశంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని స్థానిక మండల అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు అన్నారు. పీ4సర్వేలో ఉన్న బంగారు కుటుంబాలకు జీవనోపాధి అందించాలన్నారు. ఈ టార్గెట్‌లో అన్ని బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు అందించేందు కు లోన్లు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమానికి రామతులసి అధ్యక్షత వహించగా వీవోఏలు, వీవోబీలు, సీసీలు, ఏపీఎంలు, సెక్రటరీలు హాజరయ్యారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

వేమూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధి గ్రామాల్లో అర్హులైన కౌలు రైతులను గుర్తించి వారందరికి ప్రభుత్వపరంగా గుర్తింపు కార్డులు అందే విధంగా చూడాలని తహసీల్దార్ సుశీల, ఏవో ప్రేమ్‌సాగర్‌లు సిబ్బందిని ఆదేశించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, వీపీఏల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దరఖాస్తుదారులందరికీ త్వరగా కౌలు రైతు కార్డులను మంజూరు చేయాలన్నారు. సంబంధిత రైతులు వీఆర్వోలను కలిసి దరఖాస్తు చేసుకునే పద్ధతిని వీపీఏలు తెలియజేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి ఈకెవైసీ చేయించుకోవాల్సిన రైతులను కూడా గుర్తించి వారికి సహకరించాలని తెలిపారు.

పోలీసురావుకు విశిష్ట పురస్కార్ అవార్డు



కలెక్టర్ చేతుల మీదగా విశిష్ట పురస్కార్ అవార్డు అందుకుంటున్న రెడ్‌క్రాస్ సొసైటీ మండల చైర్మన్ పోలీసురావు

కర్లపాలె, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తరపున మండలంలో ప్రజలకు చేసిన సేవలకు విశిష్ట పురస్కార్ అవార్డు పొందినట్లు మండల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ పోలీసురావు తెలిపారు. గురువారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో రెడ్‌క్రాస్ సేవా అవార్డుల్లో భాగంగా పోలీసురావు విశిష్ట పురస్కార్ అవార్డును కలెక్టర్ చేతుల మీదగా అందుకున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, ఆర్డీవో, డీఎంహెచ్‌వో, నారాయణభట్టు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సిద్దార్థకు ఉత్తమ పురస్కారం

కర్లపాలెం మండలం పేరలి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ పాతూరు సిద్దార్థకు రెడ్‌క్రాస్ ఉత్తమ పురస్కారం దక్కినట్లు డాక్టర్ సిద్దార్థ తెలియజేశారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జె.వెంకటమురళి చేతుల మీదగా గురువారం ఈ ఉత్తమ పురస్కారం అందుకున్నట్లు ఆయన తెలియజేశారు.

రేపల్లె తహసీల్దార్‌కు ప్రశంసాపత్రం



తహసీల్దార్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్

రేపల్లె, జూన్ 26(ఆంధ్రజ్యోతి): రేపల్లె తహసీల్దార్‌గా సేవలు అందిస్తున్న మోర్ల శ్రీనివాసరావుని కలెక్టర్ వెంకటమురళి అభినందించారు. మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను రేపల్లె రెడ్‌క్రాస్ సొసైటీ ఆయనకు ప్రశంసాపత్రాన్ని అందజేసింది. దీనిని కలెక్టర్ చేతుల మీదగా తహసీల్దార్ అందుకున్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం

అమృతలూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పూర్వ విద్యార్థుల సహకారంతో అభివృద్ధి చేసిన పనులను ఎంపీపీ రావర్ల నరేంద్రకుమార్ గురువారం ప్రారంభించారు. 1982-83 సంవత్సర పూర్వ విద్యార్థులు రూ2.30 లక్షలతో అసంపూర్తిగా ఉన్న ఆటస్థలం ప్రహరీ నిర్మాణం చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి సుంకర శివకుమార్ పాఠశాల సమావేశం భవనంలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటుతో పాటు, కుర్చీలు, గ్రిల్ ఏర్పాటు నిమిత్తం రూ.లక్ష 25 వేలు అందించారు. ఈ సందర్భంగా దాతను ఎంపీపీ రావర్ల నరేంద్రకుమార్, తహసీల్దార్ కూచిపూడి నెహ్రూ బాబు, ఎంఈవో రమేష్‌బాబు, సుబ్బయ్య, విద్యాకమిటీ చైర్మన్ వినయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలు విస్తరింప చేయాలి

● కలెక్టర్ జేవీ మురళి



రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడు హెన్రీడ్యూనాంట్ పటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ జేవీ మురళి, ఎమ్మెల్యే నరేంద్రవర్మ తదితరులు

బాపట్ల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలను విస్తరింప చేయటానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో గురువారం రెడ్‌క్రాస్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీడ్యూనాంట్ పటానికి పుష్పాంజలి ఘటించి అక్కడ జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలు ఎలకట్టలేనివన్నారు. రెడ్‌క్రాస్ సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలో బాపట్లజిల్లాకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు. గవర్నర్ చేతులమీదగా రెడ్‌క్రాస్ బెస్ట్ అవార్డు అందుకోవటం గర్వకారణంగా ఉందన్నారు. రెడ్‌క్రాస్ సభ్యత్వాల నమోదులోనే రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో నిలిచామన్నారు. కృష్ణానది వరదల సమయంలో బాధితులకు రెడ్‌క్రాస్ బృందం అందించిన సేవలు ఆదర్శనీయమన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ విపత్తులు, అత్యవసర సమయాల్లో రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రజల ఆరోగ్యం, సంరక్షణలో రెడ్‌క్రాస్ ముందుంటుందని తెలిపారు. సభ్యత్వాల నమోదులో ముఖ్యపాత్ర పోషించిన అధికారులకు ఈ సందర్భంగా అవార్డులు ప్రదానం చేశారు. కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే వేగేశన కలిసి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్‌గౌడ్, డీఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ, సాంఘిక సంక్షేమశాఖ జిల్లాఅధికారి రాజాదెబోరా, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఆర్డీవో పి.గ్లోరియా, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ బి.ఎ్‌నారాయణభట్టు, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వద్దు.. మీ భవిష్యత్తే ముద్దు

● మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్



డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

రేపల్లె, జూన్ 26(ఆంధ్రజ్యోతి): యువత మత్తుపదార్థాలకు బానిసై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. గురువారం రేపల్లెపట్టణ పోలీసులు నిర్వహించిన డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో డ్రగ్స్ మహమ్మారికి యువత దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. చదువుకునే వయసులో మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. డ్రగ్స్ రహిత సమాజమే మనందరి ధ్యేయమని ఆయన ఉద్ఘాటించారు. అనంతరం డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం నేరం, అందుకు చట్టరీత్యా శిక్ష తప్పదని ఆయన తెలిపారు. రేపల్లె ప్రధాన రహదారిలో డిగ్రీ, ఇంటర్, స్కూల్ విద్యార్థులు ప్ల కార్డులతో మత్తుపదార్థాలు వద్దు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మీ, సీఐ మల్లికార్జున్‌రావు, తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, నియోజకవర్గ జనసేన నాయకుడు మత్తిభాస్కరరావు, బీజేపీ నాయకుడు సాంబశివరావు, మహిళలు, యువత, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలి : తహసీల్దార్

నగరం, జూన్ 26(ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాలకు బానిసై ఎంతోమంది యువకులు భవిష్యత్తును అంధకారంగా మార్చుకుంటున్నారని తహసీల్దార్ జీ నాంచారయ్య అన్నారు. గురువారం ఎంపీడీవో శ్రీనివాసరావుతో కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులతో కలసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను తీసుకోవటం ద్వారా భవిష్యత్తు అంధకారంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. సీడీపీవో సుచిత్ర గ్రామీణ ప్రాంతాల్లో యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు నగరం సెంటర్‌లో మానవహారంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అనగాని హరికృష్ణ, నాయుడురెడ్డి, సీహెచ్ హిమబిం దు, సూపర్‌వైజర్ పి.రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోస్టల్ సెక్యూరిటి పోలీసు ఆధ్వర్యంలో అవగాహన



విద్యార్థులతో కలిసి ముత్తాయపాలెంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది

బాపట్ల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యలంకలోని కోస్టల్ సెక్యూరిటి పోలీసుస్టేషన్ (మెరైన్) ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సూర్యలంక ఎయిర్‌ఫోర్స్‌స్టేషన్‌లోని కేంద్రీయ విద్యాలయం నందు, ముత్తాయపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే భౌతిక, మానసిక, సామాజిక నష్టాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యువత చైతన్యంతో ముందుకు సాగాలంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెరైన్ ఎస్ఐలు ఎస్ శివనాగిరెడ్డి, శ్రీనివాసరావు, సిబ్బంది, ఉపాధ్యాయులు అనీల్‌కుమార్, సతీష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్యఘర్‌ను ఉపయోగించుకోవాలి

● డీఎల్‌డీవో సీహెచ్ విజయలక్ష్మి

కర్లపాలెం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజలందరికి చేరువ చేయాలని అధికారులందరూ పథకంపై అవగాహన కల్పించి ప్రతి కుటుంబానికి సూర్యఘర్ పథకాన్ని అమలు చేయాలని డీఎల్‌డీవో సీహెచ్ విజయలక్ష్మి అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అధ్యక్షతన సీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ రజనీ, ఏపీఎం శ్రీనివాసరెడ్డి, ఏపీవో శ్యామ్, డీఎల్‌డీవో సీసీ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డీఎల్‌డీవో విజయలక్ష్మి

పోలీసు శాఖకు కృత్రిమ మేధ

- ఇన్నోవేటివ్ హ్యాకథాన్-2025కి గుంటూరు వేదిక
- 27, 28, 29 తేదీల్లో చౌడవరం ఆర్‌వీఆర్ కళాశాలలో నిర్వహణ
- తొలి రోజున హాజరుకానున్న సీఎం చంద్రబాబు, హోం మంత్రి, డీజీపీ

గుంటూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కృత్రిమ మేధ(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)ని అందిపుచ్చుకొనేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ సిద్ధమైంది. కేసుల దర్యాప్తులో సాంకేతికంగా ఎదురౌతున్న సవాళ్లను అధిగమించేందుకు ఏఐని వినియోగించుకోవాలని నిర్ణయించింది. ఇందుకోసం జాతీయ స్థాయి హ్యాకథాన్‌ని ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించనుంది. గుంటూరు పశ్చిమ మండలంలోని చౌడవరంలో ఉన్న ఆర్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో హ్యాకథాన్ నిర్వహణకు పోలీసు శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. తొలి రోజున జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, పోలీసు ఉన్నతాధికారులు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు హాజరుకానున్నారు. శని, ఆదివారంలలో టెక్నికల్ సెషన్స్ జరుగుతాయని పోలీసు అధికారవర్గాలు తెలిపాయి.

ఏఐ ఫర్ ఆంధ్రపోలీసు ఇన్నోవేషన్ హ్యాకథాన్ - 2025 పేరుతో నిర్వహించబోతున్న ఈ కార్యక్రమానికి పోలీసు శాఖ ప్రత్యేక వెబ్‌సైట్‌ని రూపొందించింది. గత కొన్ని రోజులుగా ఈ హ్యాకథాన్‌లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్స్ నిర్వహిస్తోన్నది. అలానే వలంటీర్లుగా పని చేసేందుకు కూడా రిజిస్ట్రేషన్ చేసుకొనేందుకు వెబ్‌సైట్ ద్వారా అవకాశం కల్పించింది. ఆపరేషన్స్ అండ్ టెక్నికల్ సర్వీసెస్ ఐజీపీ డాక్టర్ సీహెచ్ శ్రీకాంత్, ఫోర్ సైట్ ఏఐ సీఈవో సూర్య కొత్త కీలకోపన్యాసం చేస్తారు. నేటి సమాజంలో పోలీసు శాఖ ఎనిమిది అత్యధిక ప్రభావిత వినియోగ కేసులను గుర్తించింది. తరచుగా నమోదు అవుతున్న ఈ కేసులను పరిష్కరించేందుకు కృత్రిమ మేధ ద్వారానే సాధ్యమని అభిప్రాయపడుతున్నది. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా నిపుణులను ఈ హ్యాకథాన్‌కి ఆహ్వానించింది. మూడు రోజుల పాటు జరిగే టెక్నికల్ సెషన్స్‌లో సమస్యలు, సవాళ్లపై చర్చించి పరిష్కారాలను కనుగొనాలనేది ప్రధాన లక్ష్యం. పబ్లిక్ సర్వీసు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో సమస్యలకు పరిష్కారం కనుగొనడానికి ఇదొక గొప్ప వేదిక అవుతుందని పేర్కొంటున్నది.



ఆర్‌వీఆర్ కళాశాలలో పోలీసు శాఖకు కృతిమ మేధ హ్యాకథాన్ నిర్వహణకు చేసిన ఏర్పాట్లు

ఎనిమిది కేసులు ఇలా..

పీఎస్/ఎస్‌పీ/సీవో స్థాయిలో స్వీకరించిన పిటీషన్లను విశ్లేషించి, వాటి పరిష్కారానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించేందుకు ఏఐ సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. దీనికి విజయనగరం ఎస్పీ వకుల్ జిందాల్ మెంటార్‌గా వ్యవహరిస్తారు. రెండో కేసుగా ఏఐ పవర్డ్ సీసీటీఎన్ఎస్ డేటా నుంచి స్వర ఆధారిత సహజ భాషలో ప్రశ్నించడం, రిపోర్టు జనరేట్ చేయడం. దీనికి మెంటార్‌గా ఐపీఎస్ అధికారి సిద్ధార్థ కౌశల్ వ్యవహరిస్తారు. మూడో కేసుగా ఏఐ పవర్డ్ సోషల్ మీడియాలో స్పాన్సర్డ్ స్కామ్ యాడ్స్‌ని గుర్తించడం, రిపోర్టు చేయడం. దీనికి హ్యాష్‌ట్యాగ్ ఇంటెలిజెన్స్, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్షన్ కోసం కంటెంట్ విశ్లేషించడం. దీనికి మెంటార్‌గా ఏపీఎస్‌పీ బెటాలి యన్ డీఐజీ డాక్టర్ ఫకీరప్ప కగినెల్లి వ్యవహరిస్తారు. నాల్గో కేసుగా ఏఐ పవర్డ్ సీడీఆర్/ఐపీడీఆర్‌కు చెందిన పెద్ద వాల్యూమ్స్‌ని విశ్లేషించడం. ఈ కేసుకు మెంటార్‌గా ఏలూరు ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ఉంటారు. డయల్ 112, క్రైం హాట్‌స్పాట్స్‌లకు ఎఫ్ఐఆర్‌లు జనరేట్ చేయడం, లాండ్ అండ్ ఆర్డర్ కాపాడేందుకు వేగవంతంగా హెచ్చరికలు పంపేందుకు ఏఐ విశ్లేషణ చేయడం కోసం ఐదు కేసుని నిర్ణయించారు. దీనికి ఐదో బెటాలియన్ కమాండెంట్ మల్లిక గార్గ్ మెంటార్‌గా ఉంటారు. ఆరో కేసుగా రివార్డులు, మెడల్స్ మూల్యాంకనం చేసేందుకు డిజిటల్ సర్వీసు రికార్డు పుస్తకాలను ఏఐ ద్వారా విశ్లేషించడం. దీనికి ఐజీపీ టీ రాజకుమారి మెంటార్‌గా ఉంటారు. వాట్సాప్, గ్రూపు చాట్స్ డేటాని ఏఐ ద్వారా విశ్లేషించి ముఖ్యమైన అంశాలను గుర్తించడం, ముందస్తు హెచ్చరికలు పంపేందుకు ఆరో కేసుగా నిర్ణయించారు. దీనికి విజయనగరం ఎస్పీ వకుల్ జిందాల్ మెంటార్‌గా ఉంటారు. ప్రాంతీయ, ఆంగ్ల దినపత్రికల్లో ప్రచురితమైన వార్తలను ఏఐ ద్వారా విశ్లేషించేందుకు ఎనిమిదో కేసుని తీసుకొన్నారు. దీనికి ఐదో బెటాలియన్ కమాండెంట్ మల్లిక గార్గ్ మెంటార్‌గా వ్యవహరిస్తారు.

ఒక్కో కేసు పరిష్కారానికి నగదు బహుమతులు

పోలీసు శాఖ గుర్తించిన ఎనిమిది హై ఇంపాక్ట్ కేసుల్లో అత్యుత్తమమైన పరిష్కారమార్గాన్ని చూపించిన సాంకేతిక నిపుణులకు నగదు బహుమతిని కూడా ప్రదానం చేయనుంది. ఒక్కో కేసుకు ప్రథమ బహుమతి కింద రూ. 75 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 50 వేలు నగదుని ఇస్తామని ప్రకటించింది. దీంతో దేశ వ్యాప్తంగా అనేకమంది సాఫ్టవేర్ రంగ నిపుణులు రిజిస్ట్రేషన్స్ చేసుకొన్నారు. ముఖ్యంగా శని, ఆదివారంలలో ఈ హ్యాకథాన్‌కు హాజరయ్యేందుకు రానున్నారు.



సమావేశంలో పాల్గొన్న చైర్మన్ యశ్వంత్‌కుమార్, ఈడీ విశ్వశ్రీ

పొగాకు ఉత్పత్తి లక్ష్యం కుదింపు

- 2025-26 పంటకాలానికి 142 మిలియన్ కేజీల పరిమాణం నిర్ధారణ
- గత ఏడాదితో పోల్చితే 25 మిలియన్ కేజీలను తగ్గించిన పొగాకు బోర్డు
- ధర పతనం కావడమే కారణని బోర్డు సమావేశంలో నిర్ణయం

గుంటూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తి లక్ష్యాన్ని టుబాకో బోర్డు కుదించింది. 2025-26 పంటకాలానికి 142 మిలియన్ కేజీల ఉత్పత్తిని నిర్ధారించింది. గురు వారం గుంటూరు నగరంలోని పొగాకు బోర్డు కార్యాలయంలో జరిగిన 165వ సమావేశంలో ప్రజాప్ర తినిధులు, అధికారులు చర్చించి ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. టుబాకో బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఈడీ బీ విశ్వశ్రీ, బెంగళూరు ఆక్షన్స్ డైరెక్టర్ శ్రీనివాస్, వైస్‌చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య, బోర్డు సభ్యులు జీసీ విక్రమ్ రాజ్, గుత్తా వాసుబాబు హాజరయ్యారు. సమావేశంలో ప్రధానంగా ప్రస్తుత సంవత్సరంలో పొగాకు రైతుకు తలెత్తిన నష్టాలు, విదేశాల నుంచి వస్తున్న ఎగుమతి ఆర్డర్ల గురించి చర్చించడం జరిగిందని చైర్మన్ యశ్వంత్‌కుమార్ తెలిపారు. గత రెండేళ్లలో భారత్‌తో పోటీపడి పొగాకు పండించే బ్రెజిల్, జింబాబ్వే, టాంజానియా, మోజాంబికా తదితర దేశాల్లో పంట తక్కువగా ఉండటం వలన ఇక్కడి రైతులకు అధిక లాభాలు వచ్చాయన్నారు. పొగాకు బోర్డు చరిత్రలో రికార్డు స్థాయిలో 240 మిలియన్ కేజీల పొగాకుని రైతులు ఉత్పత్తి చేశారన్నారు. వాస్తవానికి 2024-25 సంవత్సరానికి 167 మిలియన్ కేజీల ఉత్పత్తినే లక్ష్యంగా నిర్ధారించడం జరిగిందని, అయితే రైతులు అనధికారికంగా వర్జీనియా పొగాకుతో పాటు లోగ్రేడ్, నల్లబర్లీ వంటి రకాలు సాగు చేశారన్నారు. దీని వలన డిమాండ్ లేక ధర తగ్గిందన్నారు. రైతుల ఆందోళనల దృష్ట్యా ఇటీవలే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ టుబాకో బోర్డు కార్యాలయానికి వచ్చి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆ మేరకు 16 వేలం కేంద్రాలకు లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, నరసరావుపేట, ఏలూరు, జంగారెడ్డిగూడెం, గుంటూరులో ఉత్తరాది తేలికపాటి నేలలు, దక్షిణాది తేలికపాటి నేలలు, దక్షిణాది నల్లరేగడి భూములకు లక్ష్యాలను ఇస్తామన్నారు. బ్యారన్ల వారీగా విభజించి రైతులకు అన్ని వివరాలను తెలియజేస్తామని చెప్పారు. పొగాకు పండించే రైతులంతా బోర్డు నిర్ధారించిన విధంగా పంట పరిమాణానికి లోబడి ఉత్పత్తి చేసి మెరుగైన ధరలను పొందాలని సూచించారు. ఈ సమావేశానికి వర్చువల్ విధానంలో లోక్‌సభ సభ్యుడు పీ మహేష్‌కుమార్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్, వాణిజ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మౌనిక గౌర్, నిర్కా రాజమండ్రి డైరెక్టర్ మాగుంట శేషు మాధవ్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్ ఢిల్లీరావు, కర్నాటక వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ జీటీ పుత్ర, గుజరాత్, బీహార్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల నుంచి అధికారులు హాజరయ్యారు.

నిబంధనలు సడలింపు

(5వ పేజీ తరువాయి)

నిలిపివేసుకుంటున్నారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని మున్సిపాలిటీల్లో దాదాపు మూడున్నర నెలలుగా ప్లాన్‌లు మంజూరు కాక నిర్మాణాలు నిలిచిపోయాయి.

క్రిమినల్ కేసు నిబంధన ఉపసంహరణ

పట్టణాల్లో ఇళ్ల నిర్మాణానికి సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ ద్వారా ప్లాన్‌లను పురపాలక సంఘం మంజూరు చేస్తోంది. ఇది భవన నిర్మాణదారులకు ఎంతో మేలు చేస్తుందని ప్రభుత్వం భావించింది. దీంతో అనుమతుల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన పని ఉండదని ప్రకటించింది. కానీ, నిర్మాణదారుడు మంజూరైన ప్లాన్ ఉల్లంఘించి భవనం నిర్మిస్తే.. లైసెన్స్ రద్దు చేసి, కేసులు నమోదు చేసే విధంగా చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ క్రిమినల్ కేసు నిబంధనను ప్రభుత్వం ఉపసంహరిం చుకుంది. మరో పెద్ద సమస్యగా ఉన్న సెట్‌బ్యాక్ విషయంలో కూడా మార్పులు తీసుకొచ్చింది. కొత్త నిబంధన ప్రకారం భవన నిర్మాణానికి రోడ్డు వైపు మూడు మీటర్లు స్థలం వదలాలి. అయితే ఒక మీటరు స్థలం వదిలితే సరిపోతుందని సడలించిన నిబంధనల్లో పేర్కొంది. పట్టణాల్లో లైసెన్స్‌డు సర్వేయర్లు ఇళ్ల నిర్మాణాల ప్లాన్‌లకు దరఖాస్తు చేస్తున్నారు.

మీరితే.. ఎల్‌టీపీలపై వేటు..!

భవన నిర్మాణం కోసం ఆన్‌లైన్‌లో ప్లాన్ నమోదు చేసి, మున్సిపాలిటీకి ఫీజు చెల్లిస్తే అప్రూవల్ వచ్చేస్తుంది. దీంతో నిర్మాణదారుడు వెంటనే ప్లాన్ ప్రకారం పనులు ప్రారంభించవచ్చు. అయితే ఏ కొద్ది పాటి అతిక్రమణ జరిగినా ఎల్‌టీపీలపై వేటు పడుతుంది. ఆరు నెలల పాటు వారిని బ్లాక్ లిస్టులో పెడతారు. ఇటువంటివి పునరావృతమైతే వారి లైసెన్స్ రద్దు చేస్తారు. ఈ నిబంధనను మాత్రం ప్రభుత్వం సడలించలేదని ఎల్‌టీపీలు చెబుతున్నారు.

టౌన్ ప్లానింగ్ చేతిలో నుంచి..

కొత్త విధానం వల్ల పట్టణంలో ప్రతి భవనం నిర్మాణానికి నిబంధనలు పాటించాలి. ఉదాహరణకు 300 చదరపు మీటర్లలో భవన నిర్మాణం చేస్తే.. గతంలో కొంత సడలింపు ఉండేది. మార్టుగేజ్ ఉండడంతో చిన్న చిన్న తేడాలు ఉన్నా పెద్దగా పట్టించునేవారు కాదు. ఇప్పుడా పరిస్థితి లేదు. గతంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ప్లాన్ ఇచ్చేవారు. కొత్త నిబంధనల ప్రకారం ఎల్‌టీపీ ప్లాన్‌లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే సదరు అధికారులతో పని లేకుండా ప్లాన్ మంజూరవుతుంది. అపార్ట్‌మెంట్ల విషయంలోనూ ఇదే పరిస్థితి. జీ ప్లస్-5కు గతంలో టౌన్ ప్లానింగ్ ఆర్డీ పరిశీలించి ఆమోదం తెలిపేవారు. ఏమైనా అభ్యంతరాలుంటే మార్పులు చేసి, ప్లాన్ ఇచ్చేవారు. ఇప్పుడది ఉండదు. మొత్తంమ్మీద కొత్త నిబంధనలు సడలించడంతో యజమానులు భవనాల నిర్మాణాలను ప్రారంభించేందుకు సమాయత్తమవుతున్నారు.

ఆడుదాం ఆంధ్రా.. అవినీతిమయం

(5వ పేజీ తరువాయి)

విచారణ జరిపిన విజిలెన్స్ అధికారులు అవినీతికి సంబంధించిన ఆధారాలు సేకరిస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి అప్పట్లో ప్రభుత్వం ద్వారా పంపిణీ అయిన క్రికెట్ కిట్లు ఉన్నాయా లేదా.. కార్యక్రమ నిర్వహణకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించారా లేదా అని అధికారులు పరిశీలిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అటవీశాఖాధికారి సైదులు ఆధ్వర్యంలో విచారణ జరుగుతున్నట్లు తెలుస్తుంది. రెండు నెలలుగా జరుగుతున్న విచారణ మరో 10 రోజుల్లో పూర్తి చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలుస్తుంది.

క్రికెట్ ఆడకుండానే..

గుంటూరు జిల్లాలో 568 సచివాలయాల పరిధిలో 1,29,504 మందికి, 64,752 టీమ్‌లు, పల్నాడు జిల్లాలో 538 సచివాలయాలకు 1,22,664 మందికి 61,332 టీమ్‌లు, బాపట్ల జిల్లాలో 477 సచివాలయాలకు 1,08,756 మందికి 54,378 టీమ్‌లు క్రికెట్ ఆటలో పాలుపంచుకున్నట్లు రికార్డుల్లో చూపారు. ఆ జాబితాల్లోని పలువుర్ని అధికారులు పిలిచి విచారించగా అసలు తమకు ఆడుదాం ఆంధ్రా.. క్రికెట్ ఆట గురించే తెలియదని చెప్పినట్లు తెలుస్తోంది. తాము ఆడకుండానే పేర్లు రాసుకున్నారని చాలామంది చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు వారి వాంగ్మూలాలను అధికారులు రికార్డు చేశారు. ఇక రూ.20 వేలు వెచ్చించి క్రికెట్ కిట్లను కొనుగోలు చేశారు. అయితే ఆటల అనంతరం క్రికెట్ కిట్లను మండల విద్యాశాఖాధికారికి అప్పగించాలని ప్రభుత్వం సూచించింది. అయితే ఎక్కువ సచివాలయాల్లో వైసీపీ నాయకులు, వారి అనుచరులకు కిట్లను పందారం చేసినట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమం సందర్భంగా భోజన ఏర్పాట్లకు ఒక్కో వార్డు సచివాలయానికి రూ.లక్ష, గ్రామ సచివాలయానికి రూ.10 వేలు, మండల స్థాయిలో ఎంపీడీవోకు రూ.50 వేల వరకు కేటాయించారు. అయితే ఆ బిల్లులను పరిశీలించిన అధికారులు భోజనాలు పెట్టకపోయినా పెట్టినట్లు చూపించి రూ.50 లక్షలు స్వాహా చేశారని అధికారులు గుర్తించారని సమాచారం. జగన్ బొమ్మతో ఉన్న వేల టీ షర్టులు సచివాలయాల్లో దుమ్ముతో నిండిపోగా వాటి విలువను అధికారులు లెక్కిస్తున్నారు.

విద్యుత్ శాఖ.. సర్కిల్స్ పునర్విభజన

- గుంటూరు, సీఆర్‌డీఏ, బాపట్ల, పల్నాడు సర్కిల్స్‌లో సబ్ డివిజన్‌ల మార్పులు
- సీఆర్డీయే సర్కిల్‌లో కొత్తగా అమరావతి క్యాపిటల్ డివిజన్ ఏర్పాటు

గుంటూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలో సర్కిల్స్ పునర్విభజన ప్రక్రియ ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. ప్రస్తుతమున్న జిల్లాల వారీగా సర్కిల్స్‌ను కొనసాగిస్తూ.. అందులో సబ్ డివిజన్‌లలో మార్పులు, చేర్పులు చేస్తూ విభజన ప్రక్రియను పూర్తి చేశారు. ఈ మేరకు సర్కిల్స్ విభజనకు సంబంధించి ఉత్తర్వులను సీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల జిల్లాల పర్యటనలో భాగంగా గుంటూరు సర్కిల్ పర్యటనకు వచ్చిన సీఎండీ పుల్లారెడ్డి, టెక్నికల్ డైరక్టర్ ఆవుల మురళీకృష్ణయాదవ్ సంస్థలో సర్కిల్స్ పునర్విభజన ప్రక్రియ చేపట్టామని తెలిపారు. గుంటూరు, పల్నాడు, సీఆర్డీయే, బాపట్ల సర్కిల్స్‌లో ప్రస్తుతం ఉన్న డివిజన్‌లనే కొనసాగిస్తూ సబ్ డివిజన్‌లలో మార్పులు, చేర్పులు చేస్తూ విభజన ప్రక్రియ చేపట్టారు.

● సీఆర్డీయే సర్కిల్‌లో..

మంగళగిరి డివిజన్‌తో పాటు రాజధాని ప్రాంతమైన రాయపూడి కేంద్రంగా అమరావతి క్యాపిటల్ పేరుతో కొత్తగా డివిజన్‌ను ఏర్పాటు చేశారు. గతంలో సీఆర్‌డీఏలో చిలకలూరిపేట, మంగళగిరి కేంద్రంగా అమరావతి డివిజన్ ఉండేది.. దాన్ని తాజాగా పేరు మార్చి రాయపూడి కేంద్రంగా అమరావతి క్యాపిటల్ డివిజన్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అమరావతి క్యాపిటల్ డివిజన్ లో అమరావతి టౌన్, అమరావతి రూరల్, మంగళగిరి టౌన్, మంగళగిరి రూరల్ పేరుతో నాలుగు సబ్ డివిజన్‌లు కాగా... 13 సెక్షన్ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. గతంలో సీఆర్‌డీఏలో 15 సెక్షన్‌లు ఉండేవి.

● గుంటూరు సర్కిల్‌లో....

గుంటూరు సర్కిల్ పరిధిలో గుంటూరు టౌన్-1, తెనాలి డివిజన్‌లుండగా గుంటూరు టౌన్-1, 2, 3, 4 కాగా తెనాలి టౌన్, తెనాలి రూరల్, పొన్నూరుతో మొత్తం 7 సబ్ డివిజన్‌లున్నాయి. రెండు డివిజన్‌లలో కలిపి మొత్తం 25 సెక్షన్‌లను ఏర్పాటు చేశారు. కాగా గతంలో 8 సబ్ డివిజన్‌లలో ఒకటి కుదించగా గతంలో 29 సెక్షన్‌లున్నాయి.

● పల్నాడు సర్కిల్‌లో.....

పల్నాడు సర్కిల్‌లో గతంలో నరసరావుపేట, మాచర్ల డివిజన్‌లుండగా కొత్తగా చిలకలూరిపేట డివిజన్‌తో మొత్తం మూడు డివిజన్‌లను ఏర్పాటు చేశారు. మాచర్ల డివిజన్‌లో దాచేపల్లి, గురజాల, మాచర్ల, పిడుగురాళ్ళ సబ్ డివిజన్‌లు కాగా, నరసరావుపేట డివిజన్‌లో నరసరావుపేట టౌన్, నరసరావుపేట రూరల్, వినుకొండ సబ్ డివిజన్‌లుండగా, చిలకలూరిపేట డివిజన్‌లో చిలకలూరిపేట, సత్తెనపల్లి టౌన్, సత్తెనపల్లి రూరల్ సబ్ డివిజన్‌లతో మొత్తం పది సబ్ డివిజన్‌లు, 38 సెక్షన్‌లతో పల్నాడు సర్కిల్ విభజించారు.

● బాపట్ల సర్కిల్‌లో

బాపట్ల సర్కిల్‌లో బాపట్ల, చీరాల, అద్దంకి డివిజన్‌లు యథాతదంగా ఉన్నాయి. గతంలో ఇక్కడ 8 సబ్ డివిజన్‌లుండగా కొత్తగా మరో సబ్ డివిజన్‌తో మొత్తం 9 సబ్ డివిజన్‌లు, 31 సెక్షన్‌లతో ఏర్పాటు చేశారు. అద్దంకి డివిజన్‌లో అద్దంకి, మార్టూరు సబ్ డివిజన్‌లు కాగా, బాపట్ల డివిజన్‌లో బాపట్ల, చెరుకుపల్లి, చుండూరు, రేపల్లె సబ్ డివిజన్‌లు, చీరాల డివిజన్‌లో చీరాల, పర్చూరు, వేటపాలెం సబ్ డివిజన్‌లున్నాయి. ఇక్కడ గతంలో 28 సెక్షన్ కార్యాలయాలుండగా కొత్తగా 31 సెక్షన్‌లు ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ బలోపేతానికి వ్యూహాలు

- గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణంపై దృష్టి
- పల్నాడు జిల్లా సమావేశంలో ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి


నరసరావుపేట టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వ్యూహాలు రచిస్తున్నట్లు ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి తెలిపారు. నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాల్‌లో గురువారం పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆమె ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడటం రాజకీయంగా చాలా అవసరమని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టామన్నారు. పార్టీ బలోపేతానికి సంబంధించి జిల్లా స్థాయి విస్తృతస్థాయి సమావేశాల్లో నేతల ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటున్నామన్నారు. బీజేపీతో సంబంధాల కోసం టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టాయని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో స్వార్థ రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. సమావేశంలో పల్నాడు జిల్లా పరిశీలకుడు మదన మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకర్, అధికార ప్రతినిధి నాగరాజు, పల్నాడు డీసీసీ అధ్యక్షుడు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్‌తో పాటు నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు కమలాకర్, వై.రామచంద్రారెడ్డి, టి.యలమందారెడ్డి, బి.రామాంజనేయులు, పి.నాగేశ్వరరావు, సీహెచ్ చంద్రపాల్, ఎం.రాధాకృష్ణ, ఎష్ఎం బాష పాల్గొన్నారు.



చంద్రబాబుతో పాటు ర్యాలీలో పాల్గొన్న కేంద్ర మంత్రి పెమసాని ఎమ్మెల్యేలు రామాంజనేయులు ,నసీర్



మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యేలు, తెలుగుదేశం నాయకులు, విద్యార్థులు



ప్రజా చైతన్యంతోనే.. డ్రగ్స్ కట్టడి



ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న చంద్రబాబు, డీజీపీ హరీశ్‌కుమార్‌గుప్తా

(5వ పేజీ తరువాయి)

వెళ్లాలన్నారు. గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించకపోతే జాతి నిర్వీర్యమవుతుందన్నారు. జీరో డ్రగ్స్‌కు ప్రతి ఒక్కరు సహకరిస్తే రాష్ట్రంలో 100 శాతం శాంతిభద్రతలను కాపాడే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆరోగ్యంగా, ఆర్థికంగా సుసంపన్నంగా ఉండాలన్నదే లక్ష్య ంగా చంద్రబాబు విజన్‌తో పనిచేస్తున్నారన్నారు. ఈగల్ ద్వారా ఈ ఏడాదిలో తీసుకున్న చర్యలను ఐజీ రవికృష్ణ వివరించారు.

విద్యార్థులతో భారీ ప్రదర్శన

తొలుత స్థానిక అమరావతిరోడ్డులోని జ్వరాల ఆస్పత్రి నుంచి చిల్లీస్ రెస్టారెంట్ వరకు వాక్‌థాన్ నిర్వహించారు. డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో విద్యార్థులు హోరెత్తించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం చంద్రబాబు చిల్లీస్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీకన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను చంద్రబాబు తిలకించారు. అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమాల్లో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, డోలా బాలవీరాంజనేయులు, సంధ్యారాణి, మేయర్ కోవెలమూడి నాని, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, తెనాలి శ్రావణ్‌కుమార్, గళ్లా మాధవి, నసీర్‌అహ్మద్, భాష్యం ప్రవీణ్, డీజీపీ హరీశ్‌కుమార్‌గుప్తా, కలెక్టర్ నాగలక్ష్మి, కార్పొరేషన్ల చైర్మన్లు డేగల ప్రభాకర్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, హసన్‌బాషా, రాయపాటి శైలజ, నాయకులు నన్నపనేని రాజకుమారి, ముత్తినేని రాజేష్, చిట్టాబత్తిన చిట్టిబాబు, శివనాగమల్లేశ్వరరావు(మల్లి), వేములకొండ శ్రీనివాసరావు, రావిపాటి సాయికృష్ణ, మన్నవ వంశీ, షేక్ సజీల, కొమ్మినేని సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



గజమాలతో చంద్రబాబుకు స్వాగతం

తీరనున్న మంచినీటి కష్టాలు

● వేగంగా జలజీవన్ మిషన్ పనులు
● నియోజకవర్గానికి రూ.57.47 కోట్లు మంజూరు


చినకొత్తపల్లిలో వేస్తున్న మంచినీటి పైప్‌లైన్లు

అద్దంకి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): జలజీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామాలలో మంచినీటి కష్టాలు తీరనున్నాయి. ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు మంచినీటి పైప్‌లైన్ల నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అద్దంకి నియోజకవర్గంలో మొత్తం రూ.57.47 కోట్లు జలజీవన్ మిషన్ నిధులతో పనులు జరుగుతున్నాయి. మండలాల వారిగా పరిశీలిస్తే అద్దంకి మండలంలో 40 పనులకు సంబంధించి రూ.18.70 కోట్ల రూపాయలు, బల్లికురవ మండలంలో 21 రూ. 8.57 కోట్లు, పంగులూరు మండలంలో 8 పనులకు సంబంధించి రూ.4.51 కోట్లు, కొరిశపాడు మండలంలో 15 పనులకు రూ.11.16 కోట్లు, సంతమాగులూరు మండలంలో 26 పనులకు రూ.14.52 కోట్లు నిధులు మంజూరు కాగా ఇప్పటికే అత్యధికశాతం గ్రామాలలో పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలో ఉన్న వాటర్‌ట్యాంక్ వినియోగంలోకి తీసుకు రావడం, అందుబాటులోకి నీటి వనరులు ఏర్పాటు చేయడంతో పాటు గ్రామంలోని అన్ని ఇళ్లను కలుపుతూ మంచినీటి పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో నీటి కోసం దూరం వెళ్లే పనిలేకుండా ఇంటి వద్దనే కుళాయి ఏర్పాటు చేస్తారు. దీంతో గ్రామాలలో నీటికోసం దూరం వెళ్ళాల్సిన శ్రమ పూర్తిగా తగ్గిపోనుంది. మరో రెండు, మూడు నెలలలో అన్ని గ్రామాలలో ఇంటింటికి కుళాయి కనెక్షర్ ఇచ్చే విధంగా పనులు వేగంగా జరుగుతున్నాయి.

ముక్తి భవనాసికి విముక్తి కలిగేనా.!

గత టీడీపీ హయాంలో రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు

ఆ తర్వాత వైసీపీ రావడంతో పట్టించుకోని పాలకులు

పాతసింగరాయకొండ దేవస్థానంలో కోనేరు దుస్థితి ఇది

వాడుకలోకి తీసుకురావాలని కోరుతున్న భక్తులు


అభివృద్ధి చేయాల్సిన స్వామి పుష్కరిణి భవనాసి

సింగరాయకొండ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) మండలంలోని పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఉన్న ముక్తి భవనాసి(కోనేరు)కు విముక్తి కలిగించాలని భక్తులు కోరుతున్నారు. ఎంతో ప్రాశస్త్యం కలిగిన కోనేరు వినియోగంలో లేకపోవడంతో వారిని కలిచివేస్తోంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో తుదిదశకు వరకు చేపట్టిన అభివృద్ధిని ఆ తర్వాత వచ్చిన వైసీపీ పాలకులు కొనసాగించకపోవడంతో చేసినదంతా బూడిదలోపోసిన పన్నీరు అయ్యింది. దీంతో క్రమంగా కోనేరు రూపురేఖలు కోల్పోయింది. ప్రస్తుత కోనేటి దుస్థితిని చూసి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఘనమైన చరిత్ర

దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఉన్న రెండు కోనేర్లకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఒకటి పశ్చిమ వాయువ్య దిశలో ఉన్న భవనాసికాగా, మరొకటి తూర్పు ఆగ్నేయ దిశలో ఉన్న ముక్తి భవనాసి. ఇందులో ముక్తి భవనాసికి ఘనమైన చరిత్ర ఉంది. ఇంద్రుడు ఆకాశమార్గంలో పయనించే సమయంలో యోగానంద లక్ష్మీనరసింహస్వామి తీక్షణమైన రూపాన్ని చూసి తన చేతిలో ఉన్న వజ్రాయుధాన్ని నేల జారవిడుస్తాడు. వజ్రాయుధం కిందపడిన చోట ఘాతం ఏర్పడుతుంది. అదే ముక్తి భవనాసిగా ప్రసిద్ధికెక్కింది.

గతంలో అప్పటి ఎమ్మెల్యే స్వామి చొరవతో..

దేవస్థానంలో రెండు కోనేర్లలో భవనాసి వాడుకలో ఉండగా దాదాపు 60 ఏళ్ల నుంచి ముక్తి భవనాసిని పట్టించుకోకపోవడంతో అది మట్టితో పూడుకుపోయింది. చిల్లచెట్లు పెరిగిపోయి కాలుపెట్టలేని విధంగా తయారైంది. 2014-19 టీడీపీ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఆ కోనేరు అభివద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. రూ. 20 లక్షల నిధులు కేటాయించి అత్యంత సుందరంగా తీర్చి దిద్దారు. చిల్లచెట్లను, పిచ్చిమొక్కలను తొలగించారు. పూడుకుపోయినన కోనేరును తవ్వ మట్టిని కట్టగా పోసి దీర్ఘచతురస్రాకారంలో తీర్చిదిద్దారు. కట్టచుట్టూ గ్రానైట్ రాళ్లతో రివిట్‌మెంట్ చేశారు. కోనేరు మధ్య తాండవ కృష్ణుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు కూర్చోవడానికి వీలుగా గ్రానైట్‌తో పెద్ద అరుగును నిర్మించారు. భక్తుల రాకపోకలకు వీలుగా రెండు ముఖద్వారాలను ఏర్పాటుచేశారు. ముక్తి భవనాసిలో కొంతభాగం స్వామికి నిత్యం పుష్పాలు తులసీదళాలు పంపించేందుకు కేటాయించారు. కట్టచుట్టూ సెంట్రల్ లైటింగ్‌కు కూడా ప్రతిపాదనలు చేశారు. అంతలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సెంట్రల్ లైటింగ్, పూలు, తులసీమొక్కల పెంపకాన్ని పట్టించుకున్న దిక్కులేదు.

వాడుకలోకి తీసుకురావాలని కోరుకుంటున్న భక్తులు

వైసీపీ పాలకుల నిర్లక్ష్యంతో అధ్వానస్థితికి చేరుకున్న ముక్తి భవనాసిని ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో వాడుకలోకి తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు. మిగిలిన సెంట్రల్ లైటింగ్, మొక్కల పెంపకం, కోనేరు మరమ్మతులను పూర్తి చేసి కోనేరుకు ప్రారంభించి విముక్తి కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేగాక స్వామివారికి తెప్పోత్సవం నిర్వహించే ప్రధాన పుష్కరిణి అయిన భవనాసిని కూడా అభివృద్ధి చేయాలని భక్తులు కోరుకుంటున్నారు.

బాలికను గర్భవతిని చేసిన క్లాస్‌మేట్

ఒంగోలు క్రైం, జూన్26 (ఆంధ్రజ్యోతి): మైనర్ బాలికను క్లాస్‌మేట్ గర్భవతిని చేశాడు. ఈమేరకు గురువారం రిమ్స్‌వైద్యశాలలో డాక్టర్లు నిర్ధారించారు. ప్రస్తుతం బాపట్ల బధిరుల ఆశ్రమ కాలేజీలో జూనియర్ ఇంటర్ చదువుతున్న మూగ బాలికకు కాళ్లకు నీరు రావడంతో అక్కడ ఉపాధ్యాయులు గుర్తించి ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు చేయగా బాలిక 8 నెలల గర్భవతిగా నిర్ధారించారు. బాలిక ఒంగోలులోని బధిరుల పాఠశాలలో 10 వతరగతి వరకు చదువుకుంది. ఆసమయంలో కావలి చెన్నాయిపాలెంనకు చెందిన మూగ విద్యార్థి ఆదే పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అక్కడ వారి మధ్య పరిచయం ఏర్పడిందని బాలిక చెబుతున్నట్లు పోలీసులు తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మైనర్ బాలికను సఖీ సెంటర్‌కు చేర్చారు. పోలీసులు విచారణ చేపట్టారు.

ట్రాఫిక్ చక్రబంధంలో పర్చూరు

అవస్థలు పడుతున్న వాహన దారులు ప్రయాణికులు



ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్

పర్చూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ కేంద్రమైన పర్చూరులో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు జఠిలంగా మారుతోంది. వాహనాల రద్దీ పెరగడంతో పాటు, ఉదయం - సాయంత్రం సమయాల్లో గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. పర్చూరులో బాధ్యతలు స్వీకరించే పోలీసు అధికారులు, స్టేషన్‌కు వచ్చిన ఉన్నత అధికారులు విలేకర్ల సమావేశంలో 'ట్రాఫిక్ సమస్య ఉంది అని గుర్తించాం. సమస్యను పరిష్కరిస్తాం' అని చెప్పడం సర్వసాధారణం. పర్చూరు స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టే అధికారులు సమస్యను పరిష్కరిస్తాం అని చెప్పడం మినహా చర్యలు మచ్చుకు కూడా కానరాని దుస్థితి. గతంలో ఎస్సై, సీఐ స్థాయి అధికారులు బొమ్మల కూడలిలో నిలబడి ట్రాఫిక్‌ను నియంత్రించిన ఘటనలు అనేకం ఉన్నాయి. కొన్నేళ్లుగా ట్రాఫిక్ సమస్య పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. సిబ్బంది కొరత సాకుతో సమస్యను ప్రయాణికుల కష్టానికి వదిలేస్తున్నాని వారు వాపోతున్నారు. వాహనాలు స్తంభించిన సమయాల్లో పోలీసుకు సమాచారం ఇచ్చినా స్పందించిన దాఖలాలు లేవని ప్రజలు అంటున్నారు. ఉదయం సాయంత్రం సమయాల్లో 2 గంటల చొప్పున కనీసం ఇద్దరు పోలీసు సిబ్బందిని ఏర్పాట్లు చేస్తే ఇలాంటి దుస్థితి ఉండదని ప్రజలు అంటున్నారు. ఆదిశగా పోలీసు అధికారులు పర్చూరులో ట్రాఫిక్ సమస్యపై స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ శ్రమించాలి


మాట్లాడుతున్న బీజేపీ నేతలు

వాడరేవు(చీరాల), జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : నియోజక వర్గంలో బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు శ్ర మించాలని జిల్లా పార్టీ అధ్య క్షులు కొండముది బంగారు బాబు, ఇన్‌చార్జ్ పులి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురు వారం మండల పరిధిలోని వాడరేవు గ్రామంలోని ఆంజనేయుని విగ్రహం సమీపంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీకి సంబంధించిన కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ కన్వీనర్ బండారుపల్లి హేమంత్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మువ్వల వెంకటరమణ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఈవో-2 సుధాకరరావుకు సన్మానం


సుధాకరరావును సన్మానిస్తున్న సీఆర్‌పీలు, సిబ్బంది

అద్దంకిటౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అద్దంకి మండల ఎంఈవో -2 పనిచేస్తున్న బూదాటి సుధాకరరావు ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ఎంఆర్‌సీ కార్యాల యంలో సుధాకరరావును సీఆర్‌పీలు కార్యాలయం సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు రమేష్, శంకరరావు, రామకృష్ణ, గురవయ్య, పుణ్యవతి, ఎంఆర్‌సీ కార్యాలయ సిబ్బంది స్వాములు, సుబ్బయ్య, కృపారావు, ఏఈఆర్‌టీలు శ్రీనివాస్, యోనా తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో తక్షణమే పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి



మాట్లాడుతున్న రైతుసంఘం నేత కృష్ణయ్య

ఇంకొల్లు,జూన్ 26,(ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు మార్కెట్ యార్డులో తక్షణమే పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి పొగాకు కొనుగోలు చేయాలని రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు వలేటి కృష్ణయ్య డిమాండు చేశారు. ఇంకొల్లులో గురువారం రైతుసంఘం ఆధ్వర్యంలో పొగాకు రైతులతో సమావేశం నిర్వహించారు.నాలుగు నెలలుగా పొగాకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు . కాలయాపన చేయకుండా ఇంకొల్లులో వెంటనే పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలన్నారు. పర్చూరు మార్కెట్ యార్డులో కేవలం రోజుకు 150 నుండి 200 బేళ్ల మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, కనీసం ప్రతి 1000 బేళ్ల కొనుగోలు చేయాలన్నారు. ఇప్పటికే పొగాకు రంగుమారి రైతులు ఇబ్బంది పడతారన్నారు. మూడు గ్రేడుల ప్రకారం క్వింటా రూ.12వేలు, రూ.9వేలు, రూ.6 వేలకు కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాల న్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు తల్లపనేని రామారావు, కందిమళ్ల రావు కోటేశ్వరరావు, సీహెచ్.గంగయ్య, సీఐటీయూ నాయకులు నాగండ్ల వెంకట్రావు, అన్నం ఆదెయ్యబంగారుబాబు, భానుప్రసాద్ పొగాకు రైతులు పాల్గొన్నారు.రోజుకు 1000 చెక్కులు కొనుగోలు మూడు గ్రేడుల ప్రకారం పొగాకు కొనుగోలు చేయాలనే డిమాండ్లతో ఈ నెల 30 తేదిన ఇంకొల్లులో రైతులతో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు కృష్ణయ్య తెలిపారు.


గోడౌన్ పరిశీలిస్తున్న వెంకట్రావు

రెండురోజుల్లో కొనుగోలు

ఇంకొల్లు : ఇంకొల్లులో రెండు రోజులలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించను న్నట్లు పర్చూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుంజి వెంకట్రావు తెలిపారు. పర్చూరు ఎమ్మె ల్యే ఏలూరి సాంబశివరావు కృషితో పర్చూరు యార్డులో పొగాకు కొనుగోళ్ల జరుగుతున్నా యని కొంతమంది రైతులకు నగదు పడ్డాయ న్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్కెట్ యార్డు గిడ్డంగులు అధ్వానంగా తయారైయ్యాయన్నారు. ఇంకొల్లులో గత వారంగా గిడ్డంగుల మరమత్తులు చేపట్టి పొగాకు నిల్వ చేసేందుకు అధికారులను ఎమ్మెల్యే ఏలూరి ఆదేశించగా ఆ ప్రక్రియ శుక్రవారం నాటికి పూర్తవుతుందన్నారు. రైతులు ఆందోళన చెందనవసరం లేదని రెండురోజుల్లో పొగాకు కొనుగోలు చేసేందుకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ ఇంకొల్లులో గిడ్డంగులను పరిశీలించారన్నారు. గురువారం కరి శ్రీనివాసరావు, వలేరు మార్క్, చిలుకూరి శ్రీనివాసరావు, గుది సీతారామయ్య, వెంకట్రావు తదితరులు గురువారం యార్డులో ఏర్పాట్లను పరిశీలించారు.

అంగన్‌వాడీ ఆయా పోస్టులకు నోటిఫికేషన్

సంతమాగులూరు జూన్ 26 (ఆంధ్రజ్యోతి) సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు నందు మూడు అంగన్‌వాడీ ఆయా పోస్టులకు నోటిఫికేషన్ ప్రకటించారు. సంతమాగులూరు ప్రాజెక్ట్ నందు బల్లికురవ మండలంలో కొండాయపాలెం (జనరల్), కొడిదిన తూర్పు బజారు (బీసీ), సంతమాగులూరు మండలంలోని అడవిపాలెం మెయిన్ (జనరల్), పోస్టులకు నోటిఫికేషన్‌ను గురువారం ప్రాజెక్టు అధికారి సుధా జారీ చేశారు.

సబ్ ఇంజనీర్‌గా శ్రీనివాసరావు బాధ్యతలు


డీఈకి జాయినింగ్ రిపోర్ట్ ఇస్తున్న శ్రీనివాసరావు

అద్దంకి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణ విద్యుత్ కార్యాలయం సబ్‌ఇంజనీర్‌గా నాతాని శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ నుంచి బదిలీపై వచ్చిన శ్రీనివాసరావు డీఈఈ దామోదరంను కలిసి విధులలో చేరారు.

యువత మత్తు పదార్థాలకు బానిసలు అవ్వద్దు

చినగంజాం, జూన్ 26(ఆంధ్రజ్యోతి) : యువత మత్తు పదార్థలకు దూరంగా ఉండాలని, వాటికి బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఇంకొల్లు సీ.ఐ వై.వీ.రమణయ్య అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా చినగంజాంలో ఇంకొల్లు సీ.ఐ ఆధ్వర్యంలో గురువారం పోలీసు సిబ్బంది, సత్యం హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సీఐ అన్నారు. స్థానిక సత్యం హైస్కూల్ వద్ద నుండి సోపిరాల రైల్వే గేటు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం చేశారు. మానవహారంలో సీ.:ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలు కావడం వలన కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని అన్నారు. వాటి వలనే నష్టాలను ప్రజలకు, విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎస్.ఐ శీలం రమేష్, పోలీసు సిబ్బంది, సత్యం హైస్కూల్ హెచ్.ఎం. ఆర్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రిల్స్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్

అద్దంకి,జూన్26(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో శ్రీనగర్ వద్ద నామ్ రోడ్డు వెంబడి ఉన్న గ్రిల్స్‌ను ఆర్టీసీ బస్ ఢీ కొని సర్వీస్ రోడ్డులో నిలిచింది. స్థానికుల కథనం మేరకు నెల్లూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న డీలక్స్ బస్ బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత 2 గంటల సమయంలో అద్దంకి పట్టణంలోని శ్రీనగర్ వద్ద గ్రిల్స్‌ను ఢీ కొట్టుకుంటూ సర్వీస్ రోడ్డులో నుంచి ముందుకు పోయి సమీపంలోని పాఠశాల ప్రహరీ గోడ వద్ద నిలిచిపోయింది. అర్ధరాత్రి సమయం కావడం జనసంచారం లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రమాదం జరగడంతో బస్ లో ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురయ్యారు. డ్రైవర్ కరిముల్లాకు స్వల్ప గాయాలు అయ్యాయి.

అగ్నిమాపక కేంద్రం నిర్మాణం వేగవంతం చేయాలి

అగ్నిమాపకశాఖ అధికారి వినయ్‌కుమార్


పనులను పరిశీలిస్తున్న వినయ్‌కుమార్

అద్దంకి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అగ్నిమాపక కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి వినయ్‌కుమార్ అన్నారు. అద్దంకి పట్టణం లోని శింగరకొండ రోడ్డులో రూ.2.25 కోట్లతో నిర్మిస్తు న్న అగ్నిమాపక కేంద్రం పనులను గురువారం సాయంత్రం ఆయన పరిశీలించారు. అనంతరం మార్కెట్ యార్డు ఆవరణలో తాత్కాలికంగా నిర్వహిస్తున్న అగ్నిమాపక కేంద్రాన్ని పరిశీలించారు. అగ్నిమాపక యంత్రం ట్రయల్ రన్‌ను పరిశీలించారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అద్దంకి అగ్నిమాపక కేంద్ర ం అధికారి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మా భూములకు హద్దులు చూపించండి

● అటవీ అధికారులు బోర్లు వేయనీయడం లేదు
● జేసీకి నరజాముల తాండా గిరిజనుల ఫిర్యాదు


భూముల మ్యాపును పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ

పుల్లలచెరువు, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : గత కొన్ని సంవత్సరాలుగా నరజాముల తాండాలో ఫారెస్టు భూముల విషయాల్లో సమస్యలు ఏదుర్కొంటున్న గిరిజన తాండాలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, అధికారులు పర్యటించారు. గురువారం మండలంలో నరజాముల తాండాలో అధికారులతో కలిసి జేసీ రెవెన్యూ, ఫారెస్టు భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ ఏన్నో ఏళ్లగా భూములు సాగు చేసుకుంటున్నా ఫారెస్టు అధికారులు ఆ భూముల్లో బోర్లు వేయనీయడం లేదని, విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయనీయడం లేదని జేసీకి ఫిర్యాదు చేశారు. సాగులో ఉన్న భూములకు హద్దులు చూపించాలని కోరారు. అనంతరం జేసీ నివేశన స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టరు వెంకట త్రివినాగ్, డీపీవోసందీప్ కృపాకర్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా.. అవినీతిమయం

(5వ పేజీ తరువాయి)

విచారణ జరిపిన విజిలెన్స్ అధికారులు అవినీతికి సంబంధించిన ఆధారాలు సేకరిస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి అప్పట్లో ప్రభుత్వం ద్వారా పంపిణీ అయిన క్రికెట్ కిట్లు ఉన్నాయా లేదా.. కార్యక్రమ నిర్వహణకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించారా లేదా అని అధికారులు పరిశీలిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అటవీశాఖాధికారి సైదులు ఆధ్వర్యంలో విచారణ జరుగుతున్నట్లు తెలుస్తుంది. రెండు నెలలుగా జరుగుతున్న విచారణ మరో 10 రోజుల్లో పూర్తి చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలుస్తుంది.

క్రికెట్ ఆడకుండానే..

గుంటూరు జిల్లాలో 568 సచివాలయాల పరిధిలో 1,29,504 మందికి, 64,752 టీమ్‌లు, పల్నాడు జిల్లాలో 538 సచివాలయాలకు 1,22,664 మందికి 61,332 టీమ్‌లు, బాపట్ల జిల్లాలో 477 సచివాలయాలకు 1,08,756 మందికి 54,378 టీమ్‌లు క్రికెట్ ఆటలో పాలుపంచుకున్నట్లు రికార్డుల్లో చూపారు. ఆ జాబితాల్లోని పలువుర్ని అధికారులు పిలిచి విచారించగా అసలు తమకు ఆడుదాం ఆంధ్రా.. క్రికెట్ ఆట గురించే తెలియదని చెప్పినట్లు తెలుస్తోంది. తాము ఆడకుండానే పేర్లు రాసుకున్నారని చాలామంది చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు వారి వాంగ్మూలాలను అధికారులు రికార్డు చేశారు. ఇక రూ.20 వేలు వెచ్చించి క్రికెట్ కిట్లను కొనుగోలు చేశారు. అయితే ఆటల అనంతరం క్రికెట్ కిట్లను మండల విద్యాశాఖాధికారికి అప్పగించాలని ప్రభుత్వం సూచించింది. అయితే ఎక్కువ సచివాలయాల్లో వైసీపీ నాయకులు, వారి అనుచరులకు కిట్లను పందారం చేసినట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమం సందర్భంగా భోజన ఏర్పాట్లకు ఒక్కో వార్డు సచివాలయానికి రూ.లక్ష, గ్రామ సచివాలయానికి రూ.10 వేలు, మండల స్థాయిలో ఎంపీడీవోకు రూ.50 వేల వరకు కేటాయించారు. అయితే ఆ బిల్లులను పరిశీలించిన అధికారులు భోజనాలు పెట్టకపోయినా పెట్టినట్లు చూపించి రూ.50 లక్షలు స్వాహా చేశారని అధికారులు గుర్తించారని సమాచారం. జగన్ బొమ్మతో ఉన్న వేల టీ షర్టులు సచివాలయాల్లో దుమ్ముతో నిండిపోగా వాటి విలువను అధికారులు లెక్కిస్తున్నారు.

నిబంధనలు సడలింపు

(5వ పేజీ తరువాయి)

నిలిపివేసుకుంటున్నారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని మున్సిపాలిటీల్లో దాదాపు మూడున్నర నెలలుగా ప్లాన్‌లు మంజూరు కాక నిర్మాణాలు నిలిచిపోయాయి.

క్రిమినల్ కేసు నిబంధన ఉపసంహరణ

పట్టణాల్లో ఇళ్ల నిర్మాణానికి సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ ద్వారా ప్లాన్‌లను పురపాలక సంఘం మంజూరు చేస్తోంది. ఇది భవన నిర్మాణదారులకు ఎంతో మేలు చేస్తుందని ప్రభుత్వం భావించింది. దీంతో అనుమతుల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన పని ఉండదని ప్రకటించింది. కానీ, నిర్మాణదారుడు మంజూరైన ప్లాన్ ఉల్లంఘించి భవనం నిర్మిస్తే.. లైసెన్స్ రద్దు చేసి, కేసులు నమోదు చేసే విధంగా చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ క్రిమినల్ కేసు నిబంధనను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. మరో పెద్ద సమస్యగా ఉన్న సెట్ బ్యాక్ విషయంలో కూడా మార్పులు తీసుకొచ్చింది. కొత్త నిబంధన ప్రకారం భవన నిర్మాణానికి రోడ్డు వైపు మూడు మీటర్లు స్థలం వదలాలి. అయితే ఒక మీటరు స్థలం వదిలితే సరిపోతుందని సడలించిన నిబంధనల్లో పేర్కొంది. పట్టణాల్లో లైసెన్స్‌డు సర్వేయర్లు ఇళ్ల నిర్మాణాల ప్లాన్‌లకు దరఖాస్తు చేస్తున్నారు.

మీరితే.. ఎల్‌టీపీలపై వేటు..!

భవన నిర్మాణం కోసం ఆన్‌లైన్‌లో ప్లాన్ నమోదు చేసి, మున్సిపాలిటీకి ఫీజు చెల్లిస్తే అప్రూవల్ వచ్చేస్తుంది. దీంతో నిర్మాణదారుడు వెంటనే ప్లాన్ ప్రకారం పనులు ప్రారంభించవచ్చు. అయితే ఏ కొద్ది పాటి అతిక్రమణ జరిగినా ఎల్‌టీపీలపై వేటు పడుతుంది. ఆరు నెలల పాటు వారిని బ్లాక్ లిస్టులో పెడతారు. ఇటువంటివి పునరావృతమైతే వారి లైసెన్స్ రద్దు చేస్తారు. ఈ నిబంధనను మాత్రం ప్రభుత్వం సడలించలేదని ఎల్‌టీపీలు చెబుతున్నారు.

టౌన్ ప్లానింగ్ చేతిలో నుంచి..

కొత్త విధానం వల్ల పట్టణంలో ప్రతి భవనం నిర్మాణానికి నిబంధనలు పాటించాలి. ఉదాహరణకు 300 చదరపు మీటర్లలో భవన నిర్మాణం చేస్తే.. గతంలో కొంత సడలింపు ఉండేది. మార్టుగేజ్ ఉండడంతో చిన్న చిన్న తేడాలు ఉన్నా పెద్దగా పట్టించునేవారు కాదు. ఇప్పుడా పరిస్థితి లేదు. గతంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ప్లాన్ ఇచ్చేవారు. కొత్త నిబంధనల ప్రకారం ఎల్‌టీపీ ప్లాన్‌లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే సదరు అధికారులతో పని లేకుండా ప్లాన్ మంజూరవుతుంది. అపార్ట్‌మెంట్ల విషయంలోనూ ఇదే పరిస్థితి. జీ ప్లస్-5కు గతంలో టౌన్ ప్లానింగ్ ఆర్డీ పరిశీలించి ఆమోదం తెలిపేవారు. ఏమైనా అభ్యంతరాలుంటే మార్పులు చేసి, ప్లాన్ ఇచ్చేవారు. ఇప్పుడది ఉండదు. మొత్తంమ్మీద కొత్త నిబంధనలు సడలించడంతో యజమానులు భవనాల నిర్మాణాలను ప్రారంభించేందుకు సమాయత్తమవుతున్నారు.

షట్టర్ పగులగొట్టి రూ.2లక్షల నగదు చోరీ

ఒంగోలు క్రైం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): దుకాణం షట్టర్ పగులగొట్టి అందులోని రూ.2లక్షలు నగదు అపహరించుకుని వెళ్లారు దుండగులు. ఈ సంఘటన ఒంగోలు నగరం కర్నూల్‌రోడ్‌లోని మహాలక్ష్మి ఎలక్ట్రికల్స్‌లో జరిగింది. గురువారం ఉదయం షాప్ యజమాని వచ్చి చూసే సరికి షట్టర్ తాళాలు ప గులగొట్టి ఉండంతో హడావిడిగా లోపల ఉన్న క్యాష్ బాక్సును యజమాని ప రిశీలించారు. దానిని పెకలించిన దొంగలు రూ.2లక్షలు నగదు అపహరించారని గుర్తించారు. దీంతో బాధితుడు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మే రకు ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. అదే సమయంలో సమీపంలో ని మరో దుకాణం షట్టర్ కూడా పగులగొట్టి రూ.2వేల నగదు అపహరించుకె ళ్లారు. తాలూకా పోలీసులు ఆ ప్రాంతంలోని సీసీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు.

అవీ..ఇవీ..

సేవా దృక్పథం అభినందనీయం



నోటుబుక్స్‌ను అందజేస్తున్న ఎంఈవో, రోటరీ క్లబ్ సభ్యులు

అద్దంకిటౌన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): పాఠశాలలకు, విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందించే రోటరీక్లబ్, దాతల సేవా దృక్పధం అభినందనీయం అని ఎంఈవో బూదాటి సుధాకరరావు అన్నారు. గురువారం మండలంలోని తిమ్మాయపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి సౌజన్యంతో నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ, దాతల పాఠశాలకు చేస్తున్న సేవలను, అందిస్తున్న సహకారాలు విద్యార్థులు సద్వినియోగ పర్చుకోని చక్కగా చదువుకోవాలన్నారు. అనంతరం దాత శ్రీరామచంద్రమూర్తిని, ఎంఈవో సుధాకరరావును క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం బి.లక్ష్మికుమారి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, కార్యదర్శి మురళి సుధాకరరావు, కోశాధికారి మలాది శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసీల్దార్ సింగారావుకు కలెక్టర్ ప్రశంసలు



ప్రశంసపత్రం అందజేస్తున్న కలెక్టర్

పంగులూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): మండల తహసీల్దార్ సింగారావు కలెక్టర్ ద్వారా ప్రశంసాపత్రం అందుకున్నారు. రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరుకు గుర్తుగా కలెక్టర్ వెంకటమురళి గురువారం ఈ ప్రశంసాపత్రం అందజేశారు. మండలంలోని 64 మందిని రెడ్‌క్రాస్ సభ్యులుగా చేర్పించి సంస్థకు రూ.70400 నగదు జమచేశారు. రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదులో సహకరించిన అందరికీ తహసీల్దార్ సింగారావు కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ ప్రభుత్వంలో ఇష్టానుసారం పింఛన్లు

- కలెక్టర్‌కు గ్రామస్థుల ఫిర్యాదు
- విచారించిన ఎంపీడీవో



విచారిస్తున్న ఎంపీడీవో కుసుమకుమారి

బల్లికురవ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వంలో ఇష్టానుసారంగా కొందరికి నకిలీ సర్టిఫికెట్లు పెట్టి డప్పు కళాకారుల, చర్మ కళాకారుల, వృద్ధాప్య పింఛన్లను మంజూరు చేశారని వెంటనే విచారించాలని, ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన అమరనేని వినోద్ ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఎంపీడీవో కుసుమకుమారి గ్రామంలో పింఛన్లు తీసుకుంటున్న వారిని విచారించేందుకు వెళ్లారు. వీరిలో 30 మందికి గాను కేవలం ఇద్దరు మాత్రమే విచారణకు వచ్చారు. మిగిలిన వారు తమ వద్ద సర్టిఫికెట్లను తీసుకుని విచారణకు రెండు రోజుల్లో రావాలని లేకుంటే పింఛన్ల తొలగింపునకు నివేదిక పంపుతామని ఎంపీడీవో ఈసందర్భంగా తెలిపారు. ఫిర్యాదుదారులు మాట్లాడుతు గత 2019 నుండి 2024 మధ్య కాలంలో వయస్సు మార్చడంతో పాటు ఎలాంటి సర్టిఫికెట్లు లేకుండానే డప్పు కళాకారులు, చర్మ కళాకారులు అంటు పింఛన్లు మంజురు చేసి ప్రభుత్వ నిధులు దుర్వినియెగం చేశారన్నారు. గతంలో పనిచేసిన అధికార్ల పాత్ర ఇందులో పెద్దఎత్తన ఉందని వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విచారణలో పంచాయతీ కార్యదర్శి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ముగ్గురు విద్యార్థుల ఎంపిక

చినగంజాం, జూన్ 26(ఆంధ్రజ్యోతి) : చినగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం. కే.శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కపబరచి ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు తెలిపారు. బాల జ్ఞానేశ్వరి, మచవరపు సాహితి నూజివీడు ట్రిపుల్ఐటీ క్యాంపస్‌కు, బోనాసి సమీరా కడప ట్రిపుల్ఐటీ క్యాంపస్‌లో సీట్లు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.





చీరాలలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్డీవో చంద్రశేఖర్, పంగులూరులో మాట్లాడుతున్న అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, మార్టూరులో విద్యార్థుల మానవహారం

యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

చీరాల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కాలంలో డ్రగ్స్‌బారిన పడి యువత భవిత చిత్తవతుందని, వాటికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు పిలుపునిచ్చారు. చీరాల పట్టణంలో తహసీల్దార్ గోపీకృష్ణ, ఎంపీడీవో శివన్నారాయణలతో కలిసి నిషాముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు డ్రగ్స్ వినియోగంతో మానసిక స్థితిగతులను కోల్పతారని వివరించారు. వీటిని దూరంగా ఉంటామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఈవో సుబ్రహ్మణ్యం, ఆయా పాఠశాలల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలో..

కొత్తపట్నం మెరైన్ సీఐ సాంబశివరావు, ఎస్సైలు రాజేష్, సుబ్బారావు ఆధ్వర్యంలో వాడరేవు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తుపదార్థాల అనర్థాలను వివరించారు. తీరంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పందిళ్లపల్లి హైస్కూల్ ఆధ్వర్యంలో..

వేటపాలెం మండల పరిధిలోని పందిళ్లపల్లి ఉన్నత పాఠశాలలో 'డ్రగ్స్ వద్దు - ఆరోగ్యం ముద్దు' అంటూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఏకతాటిపై నిలిచి మత్తుపదార్థాల వినియోగాని నివారించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శేషమ్మ, ప్రధానోపాధ్యాయురాలు దీప్తి, వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

● పంగులూరు :పాఠశాల విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముప్పవరం పీఎస్ఎన్‌సీసీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు చదువు, క్రీడల పట్ల దృష్టిసారించాలన్నారు. అనంతరం రెవెన్యూ, ఆరోగ్య సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులతో ముప్పవరంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ. వినోద్‌బాబు, టీడీపీ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, పలువురు గ్రామస్థులు, పాఠశాల విద్యార్థులు, రెవెన్యూ, వైద్య, పోలీస్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

● మార్టూరు: యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాల వ్యసనాన్ని తరిమికొట్టాలని ఎస్ఐ సైదా అన్నారు. 'నిషా ముక్త్ బారత్ ప్రోగ్రాం' ద్వారా గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా మండలంలోని జడ్పీ హైస్కూల్స్‌లో, మాదకద్రవ్యాల నియంత్రణ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా మార్టూరు కూడలిలో ఎస్ఐ సైదా ఆధ్వర్యంలో పోలీసులు, ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మార్టూరు పోలీస్‌స్టేషన్ నుండి ప్రారంభించిన ర్యాలీ ప్రధాన కూడలి నుంచి పెద్ద అండరు పాస్ వరకు నిర్వహించారు. అనంతరం పెద్ద అండరు పాస్ వద్ద మానవహారం ఏర్పాటుచేశారు. అదేవిధంగా కోనంకి జడ్పి హైస్కూల్ లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ పర్చూరు సీడీపీవో సుభద్ర, సూపర్ వైజరు పద్మ తదితరులు మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంకా యద్దనపూడి మండలంలో పోలూరు,పూనూరు, యద్దనపూడి హైస్కూల్స్ లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. యద్దనపూడి జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో ఉపాధ్యాయులు సహకారంతో ఎంపీడీవో కృష్ణ ఆధ్వర్యంలో మానవహారం ఏర్పాటు చేశారు.

● బల్లికురవ : ఎంపీడీవో కుసుమకుమారి ఆధ్వర్యంలో గురువారం బల్లికురవలో మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంఈవో రమేష్, హెచ్ఎం హనుమంతురావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● అద్దంకిటౌన్: కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ గల్ క్లబ్ ఆధ్వర్యంలో నడవడం కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థులు ప్రగతిశీల సమాజంలో మద్యపానం, హానికరమైన ప్రభావాల గురించి అవగాహన కల్పించే నడక నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మోహనరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● సంతమాగులూరు : డ్రగ్స్‌రహిత సమాజం కోసం యువత కృషి చేయాలని ఎస్ఐ పట్టాభిరామయ్య తెలిపారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యం దినోత్సవం సందర్భంగా సంతమాగులూరులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, మండల పరిషత్ అధికారులు, రెవెన్యూ అధికారులతో కలసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వై.ఎలమంద, జిల్లా పరిషత్ ఉపకార్యనిర్వాహక అధికారి పి బాలమ్మ, సీఐ వెంకటరావు, ఎంపీడీవో జ్యోతిర్మయి, డిప్యూటీ తహసిల్దార్ రాఘవరావు, బల్లికురవ ఎస్ఐ నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

● మేదరమెట్ల : మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దని అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మేదరమెట్లలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఎవరైనా వినియోగిస్తున్నట్లు గమినిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ, ఏఎస్ఐ అహ్మద్, వైద్యులు చిట్టిబాబు, హెల్ప్ సంస్థ డైరెక్టర్ బీవీ సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

● పర్చూరు : మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తహసీల్దార్ పి.బ్రహ్మయ్య అన్నారు. జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దితోత్సం సందర్భంగా గురువారం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లాకార్డులతో మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్థానిక బొమ్మల కూడలిలో మానవహారం చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై మాల్యాద్రి మాట్లాడుతూ యువత డ్రగ్ బారినపడి జీవితాలను వృధాచేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకట రామయ్య, ఈవోఆర్‌డీ కొసనా సత్యన్నారాయణ, పంచాయితీ కార్యదర్శి మస్తాన్‌రావు, నాగేశ్వరరావు, హెచ్ఎంలు మోదుగుల నాగిరెడ్డి, బొప్పూడి భానుప్రసాద్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి :యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ సుబ్బరాజు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం అద్దంకి పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో మానవహారం గా ఏర్పడ్డారు. ర్యాలీలో పోలీసులు, పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.





బల్లికురవలో అధికారుల మానవహారం, అద్దంకిలో అధికారుల ర్యాలీ, పర్చూరు బొమ్మల కూడలిలో విద్యార్థులు, అధికారుల మానవహారం

ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందిస్తాం

జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం



తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డీఈవో

బల్లికురవ. జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ప్రతి విద్యార్థికి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తామని డీఈవో పురుషోత్తం పేర్కొన్నారు. గురువారం మండలంలోని అంబడిపూడి ఉన్నత పాఠశాలను గ్రామంలోని మోడల్ స్కూల్‌ను, ఫౌండేషన్ స్కూల్‌ను, కొణిదెన ఉన్నత పాఠశాలను, మోడల్ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. అంబడిపూడి బీసీ కాలనీ వాసులు, కొణిదెన ఎస్సీ కాలనీ వాసులు తమ పిల్లలకు తమ పరిధిలోనే ప్రాథమిక విద్యను అందించాలని బుధవారం జిల్లా కలెక్టర్ వెంకటమురళిని కలిసి పిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈవో పాఠశాలలను తనిఖీ చేశారు. చినఅంబడిపూడి బీసీ కాలనీకి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పాఠశాలను మోడల్ స్కూల్‌గా ఎంపిక చేయాలన్నారు. తమ పిల్లలు ఎస్సీ కాలనీలో ఉన్న స్కూల్‌కు వెళ్లాలంటే నడిచి వెళ్లడం ఇబ్బందిగా ఉందని తెలిపారు. కొణిదెన ఎస్సీ కాలనీకి చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలు మెడల్‌స్కూల్‌కు రావాలంటే చాలా ఇబ్బంది ఉందని గతంలో కూడా ఒక విద్యార్థి ప్రమాదంలో మృతి చెందాడని తమ కాలనీలో 5వ తరగతి వరకు ప్రాథమిక విద్యను అందించాలని డీఈవో దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మేరకు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా తాము పనిచేస్తామన్నారు. తల్లిదండ్రులు కూడా అర్థం చేసుకొని తమకు సహకరించాలన్నారు. విద్యార్థులకు సమస్యలు ఉంటే తాము ఉన్నతాధికార్ల దృష్టికి సమస్యను తీసుకు వెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం బల్లికురవ ఎంఈవో చర్చించారు. తనిఖీలో డిప్యూటీ డీఈవో గంగాధర్‌రావు, ఏఎస్‌వో సంజయ్‌కుమార్, ఎంఈవోలు వస్త్రంనాయక్, రమేష్, గోపీ, హెచ్ఎం లింగారావు, హనుమంతురావు, కేబీ వెంకటేశ్వరరావు, సీఆర్‌పీలు నాగేశ్వరరావు, రంగనాథ్, ఆశోక్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సత్కారం



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానిస్తున్న హెచ్.ఎం, ఉపాధ్యాయులు

చినగంజాం, జూన్ 26(ఆంధ్రజ్యోతి) : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సత్కరించారు. పాఠశాల ఆవరణలో హెచ్ఎం కే.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇక్కడి నుండి బదిలీపై వెళ్లిన హెచ్.ఎం.డి.రత్నకుమారి, మాథ్స్ అసిస్టెంట్లు కే.శ్రీనివాసరావు, శ్రీనివాస దీక్షితులు, సూర్యనారాయణ తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పీఎస్ ఉపాధ్యాయులు షణ్ముఖి, ఇంగ్లీషు ఉపాధ్యాయులు నాజర్‌వలికు ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. బదిలీపై ఇతర పాఠశాలల నుంచి ఇక్కడకు వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన చోట అంకితభావంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ కార్యదర్శి కుమార్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎస్.నరసింహారావు, సుబ్బారావు, కోటిరెడ్డి, సుధాకర్, శ్రీలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్ బ్రహ్మయ్యకు రెడ్‌క్రాస్ అవార్డు



అవార్డు అందుకుంటున్న బ్రహ్మయ్య

పర్చూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) :పర్చూరు తహసీల్దార్ పి.బ్రహ్మయ్యకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అవార్డు లభిం చింది. ఇండియన్ రెడ్ క్రాస్‌లో అత్యధికంగా (108) మందిని సభ్యులుగా చేర్పినందుకు ఆయనకు ఈ అవార్డు దక్కింది. గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పా టు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ వెంకటమురళి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. జిల్లాస్థాయిలో అవార్డు అందుకున్న తహసీల్దార్‌ను సిబ్బంది, ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, ఆర్‌డీవో గ్లోరియా, సిబ్బంది ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అద్దంకి, జూన్26(ఆంధ్రజ్యోతి):పట్టణంలో కొత్తగా విద్యుత్ టవర్ లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నందున శుక్రవారం భాగ్యనగర్, బెరకానగర్, పోతురాజుగండి, భవానిసెంటర్ నుంచి పాత పెట్రోల్‌బంకు నామ్ రోడ్డు వెంబడి, పోతురాజుగండి నుంచి కాకానిపాలెం మండపం వరకు భవానిసెంటర్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో తోపుడు బండ్ల పంపిణీ



తోపుడు బండ్లు బహుకరిస్తున్న నిర్వాహకులు

పర్చూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చార్టర్ డే సందర్భంగా గురు వారం ముగ్గురు చిరు వ్యాపారులకు తోడుపు బండ్లు ఉచితంగా అందజేశా రు. పర్చూరు క్లబ్‌తోపాటు, పండరీపురం, జూబ్లీహిల్స్ రోటరీ సంయుక్త ఆర్థిక సహకారం అందజేసినట్లు క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ తెలిపారు. రోటరీ సేవా కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, పాబోలు ఉదయభాస్కర్, నాగభైరు శ్రీనివాసరావు, పాబోలు వెంకటేశ్వ ర్లు, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోడూరి శేషబ్రహ్మచారి, కాసా అశోక్‌కుమార్, పోలి శెట్టి చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని ద్విచక్రవాహనదారునికి గాయాలు

మార్టూరు, జూన్26(ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొని ద్విచక్రవాహనదారుడికి గాయాలైన ఘటన మండలంలోని నాగరాజుపల్లి వెళ్లే దారిలో ఐర్ ఫ్యాక్టరీ సమీపంలో గురువారం సాయంత్రం చోటుచేసుకొంది. గ్రానైట్ ముడిరాయిని రవాణా చేస్తున్న లారీ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న తంగిరాల అబ్రహం తలకు బలమైన గాయాలుకాగా, మరో వ్యక్తి రాజేష్ స్వల్పగాయాలతో బయటపడ్డారు. బల్లికురవ మండలం చెన్నుపల్లి గ్రామానికి చెందిన వారిద్దరూ వ్యక్తిగత పనులు నిమిత్తం ద్విచక్రవాహనంపై మార్టూరు వచ్చి వెళుతున్నారు. అదేవిధంగా బల్లికురవ మండలంలోని గ్రానైట్ క్వారీ నుంచి మార్టూరులోని గ్రానైట్ పరిశ్రమకు ముడిరాయిని తరలిస్తున్న గ్రానైట్ లారీ రోడ్డు మలుపువద్ద ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాద సమాచారం అందుకున్న 108 వాహనం ఘటనా స్థలానికి రాగానే అబ్రహంను చిలకలూరిపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు విచారిస్తున్నారు.